RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



31 జనవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:206

## మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన గవర్నర్ , సీఎం





**ఛార్మినార్ ప్రజాబలం ప్రతినిధి:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్ వద్ద ఆ మహనీయుడికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సర్వమత ప్రార్థనలలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కొండా సురేఖ పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సలహాదారులు వేం నరేందర్ రెడ్డి షబ్బీర్ అలీ హర్కర వేణుగోపాల రావు , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , డీజీపీ జితేందర్ తో పాటు పలువురు ప్రముఖులు మహాత్ముడికి నివాళులు అర్పించారు.

# తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



Proposed Design

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించగా, శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు.

ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్‌గంజ్‌లో ఉండగా.. కొత్త ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు.

అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు వంటి సమస్త సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించనున్నారు.

# రసాభసాగా గ్రేటర్ కౌన్సిల్ మీటింగ్




హైదరాబాద్, జనవరి 30 టర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై మాట్లాడాలని మేయర్ విజయలక్ష్మి కోరారు. అయితే ప్రశ్నోత్తరాల కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు మేయర్‌కి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. పోడియం దగ్గరకు దూసుకెళ్లి.. పేపర్లు చించి మేయర్‌పైకి విసిరారు. వారిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ఆ గందరగోళం మధ్యే జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు.బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రశ్నోత్తరాలను మేయర్ ప్రారంభించారు. ప్రశ్నోత్తరాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మేయర్ పోడియంను చుట్టుముట్టి బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతకీ బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటంతో జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. సభ నుంచి బయటకు పంపడంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నాకు దిగింది.ప్రజల పక్షాన మాట్లాడితే సభ నుంచి బయటకు పంపుతారా.. అంటూ బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన నడుస్తోందన్నారు ఎమ్మెల్యే వివేకానందగౌడ్. చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం ప్రజాస్వామిక విధానం కాదన్నారు. సభను అడ్డుకోవాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశానికి వచ్చారని అధికారపక్షం విమర్శిస్తోంది. సభలో అలా వ్యవహరించడం సరికాదని మండిపడుతున్నా కాంగ్రెస్ కార్పొరేటర్లు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యులు కావాలనే సభలో గందరగోళం సృష్టించారని అంటున్నారు ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి. బడ్జెట్‌పై చర్చ జరగకుండా.. ఆ రెండు పార్టీలు కావాలనే గొడవ చేశాయని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కుతారా

హైదరాబాద్లో నిర్వహించిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఉద్రిక్తతలకు దారితీసింది. సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ఆందోళన చేపట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మేయర్ విజయలక్ష్మి బడ్జెట్ ప్రవేశపెట్టారు.

రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అయితే బడ్జెట్ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. బడ్జెట్పై ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ క్రమంలోనే మేయర్ పోడియాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే వీరిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా యత్నించడంతో కౌన్సిల్ సమావేశంలో రసాభాసగా సాగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. పలువురు కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ జీహెచ్ఎంసీ కార్యాలయంకు చేరుకున్నారు. జీహెచ్ఎంసీ పరిస్థితి దారుణంగా ఉందని విమర్శించారు. తమ డివిజన్లకు నిధులు కేటాయించటం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా తమ డివిజన్లను నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారుబీఆర్ఎస్ కార్పొరేటర్లు అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరి ఆమోదంతో బడ్జెట్ను ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. పరిస్థితులు తీవ్రతరం అవుతుండడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తమ పార్టీ కార్పొరేటర్లను అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు తమ కార్పొరేటర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా? గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు మా ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కుతారా? పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్ధ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదు' అని అన్నారు.

హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామని వెల్లడించారు. అరెస్టు చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలను చేయకుండా అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# విద్యుత్ సామర్థ్యం.పెంపులో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు



రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్(బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖ అధికార బృందం హిమాచల్ ప్రదేశ్ ను సందర్శించి, ఆ ప్రతిపాదనను అధ్యయనం చేసి 100 ఎ ్గమీఖ పై సంతకం చేసి త్వరితగతిన పంపితే తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ విందర్ సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం దీూు విధానంలో 22 హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖకు చెందిన అధికారి బృందం హిమాచల్ ప్రదేశ్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా, వారు హిమాచల్ ప్రదేశ్ విద్యుత్ శాఖ కార్యదర్శితో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే, రాజూ× హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (400 మెగావాట్లు) మరియు వీ§ూ= హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (120 మెగావాట్లు) ప్రాంతాలను పరిశీలించారు. తమ అధ్యయనంలో, 100 మెగావాట్లకు పైబడి సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తి వ్యక్తం చేయాలని సిఫారసు చేశారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ విందర్ సింగ్ తో సమావేశమయ్యారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ అధికారుల సమక్షంలో, తెలంగాణ ప్రభుత్వం రాజూ× (400 మెగావాట్లు) మరియు వీ§ూ= (120 మెగావాట్లు) హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను సమర్పించింది.

ఈ సందర్భంగా ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎం కోరారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసిన అనంతరం త్వరితగతిన వీశీఖ పై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోఎలక్ట్రిక్ విద్యుత్ తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయబడుతుంది. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు మరియు భవిష్యత్ విద్యుత్ డిమాండ్లను తీర్చేందుకు విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత బలపడేందుకు ఉపయోగపడుతుంది.

## మిలటరీ హెలీకాప్టర్..విమానం డీ..68 మంది మృతి ?!.

వాషింగ్టన్ జనవరి 30 : అమెరికాలోని వాషింగ్టన్‌లో కాన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తున్న పిఎస్ఏ ఎయిర్‌లైన్స్ విమానాన్ని శిక్షణలో ఉన్న మిలటరీ హెలికాప్టర్ ఢీకొట్టడంతో రెండు నదిలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో 64 మంది, హెలికాప్టర్ లో నలుగురు ఉన్నట్టు సమాచారం.జరిగిన విమాన ప్రమాద ఘటనలో ఇప్పటివరకు 18 మృతదేహాలు వెలికితీశారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా జరిగిన వెంటనే అధికారులు, పోలీసులు, రెస్కూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో అందరూ చనిపోయినట్లు తెలుస్తోంది.మృతదేహాల కోసం వెలికితీసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు

ప్రజాబలం

31 జనవరి 2025 శుక్రవారం

# భూతలస్వర్గం డొల్లతనం!

ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. ఆకాశాన్నంటే భవనాలు, బహుళ జాతి సంస్థలు, మంచి ఉద్యోగాలు, భారీ వేతనాలు, అద్భుతమైన జీవితంగా అమెరికా గురించి మధ్యతరగతి జీవుల ఊహలు. అక్కడి పరిస్థితులు ఈ ఊహలకు భిన్నంగా ఉన్నాయి. అక్కడి పేదరికం, సంపద కేంద్రీకరణ, అప్పులు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉద్యోగాల తొలగింపు ఆ దేశ వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతూ దాని మేడిపండు స్వభావాన్ని వెల్లడి చేస్తున్నాయి.

భూతల స్వర్గంగా ప్రచారం చేయబడుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాలపై ఆధారపడి కొనసాగుతున్నది. ప్రపంచంలో ఏ దేశంలో లేని సంపద అసమానతలు అమెరికాలో ఉన్నాయి. ఇది 1920 నుండి ఎన్నడూ లేనంత స్థాయిలో నేడు ఉంది. గత 30 సంవత్సరాల్లో అగ్రశ్రేణి 1 శాతం ప్రజల సంపదలో 21 ట్రిలియన్ల (1 ట్రిలియన్ లక్ష కోట్లు) డాలర్లు పెరిగితే, దిగువ సగం మంది ప్రజలు 9 వందల బిలియన్ల డాలర్ల సంపదను కోల్పోయారు. ఐరోపా కన్నా అమెరికాలో ధనిక, పేదల మధ్య అంతరం వేగంగా పెరిగిందని ఇంపీరియల్ కాలేజీ బిజినెస్ స్కూల్లో ఫైనాన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అధ్యయనం ప్రధాన రచయితలలో ఒకరైన డాక్టర్ క్లారా మార్టినెజ్-టోలెనాడో అన్నారు. 1980 నుండి సంపద అంతరం గురించి చూస్తున్నాము. అమెరికాలోని అగ్రశ్రేణి 1% వారి సంపద ఐరోపా కంటే ఎక్కువ పెరిగింది. ఒక మాటలో చెప్పాలంటే అమెరికాలో ధనవంతుల పేదల మధ్య అంతరం చాలా ఎక్కువైంది. అమెరికాలో ధనవంతుల- పేదల మధ్య సంపద అంతరాన్ని తెలియ చేసే మరో అంశం కార్మిక అసమానత. శ్రామికవర్గ వేతనాలు తక్కువగా, శ్రమతో సంబంధం లేని వేతనాలు ఎక్కువగా ఉండటం.

2019 లెక్కల ప్రకారం అమెరికాలో 10.5% మంది పేదలు ఉన్నారు. ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోషియేషన్ ప్రచురించిన 2023 అధ్యయనం ప్రకారం అమెరికాలో మరణాలకు పేదరికం ప్రధాన కారణంగా ఉంది. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షల మంది మరణిస్తున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలు యుక్త వయస్సులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అమెరికా ఆహార ధాన్యాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నా, ఆ దేశంలో ప్రజలు ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. 2023లో దాదాపు 13.5% కుటుంబాలు ఆహార అభద్రతలో ఉన్నాయి. 2019లో జరిగిన అధ్యయనంలో గ్రాడ్యుయేట్ లోపు విద్యార్థులలో 40% మంది ఆహార అభద్రతలో ఉన్నారు. కోవిడ్- 19 సమయంలో అమెరికా కుటుంబాలకు ఆహార అభద్రత రెట్టింపు అయ్యింది. ఇది చిన్నపిల్లలు ఉన్న కుటుంబాల్లో అధికంగా ఉంది. 2020 నవంబర్ సేకరించిన హౌస్ హోల్ సర్వే డేటా ప్రకారం 2.6 కోట్ల మంది వయోజనులు (అంటే వయోజన జనాభాలో 12%) వారం రోజులుగా ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. కొన్ని సంస్థలు అభద్రతలో ఉన్న కుటుంబాలకు ఆహారాన్ని అందిస్తున్నాయి అంటే ఏ స్థాయిలో ఆహార సమస్య ఉందో అర్థమవుతుంది. అమెరికాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. 2023లో నిరుద్యోగ రేటు 3.9% ఉంటే 2024లో 4.1 శాతానికి పెరిగింది.

లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉద్యోగుల తొలగింపు స్థిరంగా కొనసాగుతున్నది. 2001 నుండి 2019 వరకు ప్రతి సంవత్సరం 2 కోట్లకు పైగా ఉద్యోగులు తొలగించబడ్డాయి. 2020 మార్చి, ఏప్రిల్ నెలల్లో కోవిడ్ కారణంగా రికార్డు స్థాయిలో తొలగింపులు జరిగాయి. 2024 జనవరి నుండి అక్టోబర్ వరకు కోటి 60 లక్షల, 40 వేల మంది ఉద్యోగుల తొలగింపు జరిగింది. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ భృతి ప్రయోజనం పొందుతున్నవారు 18 లక్షల, 70 వేల మంది. 2024 డిసెంబర్ లో కొత్తగా నిరుద్యోగ భృతి కోరుతూ 2 లక్షల, 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అమెరికా వ్యవసాయ నివేదిక ప్రకారం 2022తో పోలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు 11% పైగా పెరిగాయి. కొన్ని వస్తువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గుడ్డు ధర 4.8%, బీఫ్ మాంసం 3% కంటే ఎక్కువ పెరిగాయని చెబుతున్నారు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తానంటున్నారు. ఇదే జరిగితే ధరల పెరుగుదల ఇంకా ఎక్కువగా ఉంటుందని ప్రజలు భయపడుతున్నారు. వాటర్ గైడ్స్ చేపట్టిన సర్వేలో నిత్యావసరాల కోసం అవుతున్న ఖర్చులు తమ జీవితాలను తారుమారు చేస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల తొలగింపు, కొత్త ఉద్యోగాలు రాకపోవడంతో చేతిలో చిల్లిగవ్వ ఉండటం లేదని, ఆర్థిక ఒత్తిడి వల్ల మానసిక వేదనకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు ఆర్థిక అంశాల ఒత్తిడికి ప్రధాన కారణంగా ఉంది. యువకుల్లో ఈ ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉంది.అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎంత డొల్లతనమో దాని అప్పులే తెలియజేస్తున్నాయి. తాజా లెక్కల (27 సెప్టెంబర్ 20-24 వరకు) ప్రకారం అమెరికా చేసిన అప్పులు 36 ట్రిలియన్ (36 లక్షల కోట్ల డాలర్లు) డాలర్లు. భారత కరెన్సీలో 3,035 లక్షల కోట్ల రూపాయలు. 2024లోనే 2 లక్షల డాలర్ల అప్పు చేసింది. ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. రిపబ్లిక్ పార్టీ లేక డెమొక్రాటిక్ పార్టీ అయినా దేశ గుత్తపెట్టుబడిదారుల, సంపన్న వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. దాని ఫలితమే అమెరికాలో సంపద వ్యత్యాసాలకు, పేదరికానికి, నిరుద్యోగానికి, అధిక ధరలు, అప్పులకు కారణంగా ఉంది. వీటికి పరిష్కారం అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ఆ దేశ, వెనుకబడిన దేశాల ప్రజలు ఉద్యమించటమే.

# ఇష్టారాజ్యంగా ప్రైవేటు ఆస్పత్రులు.....!

## ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కుతున్న ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యం ..?

## చూసి చూడనట్టు వివరిస్తున్న జిల్లా అధికారులు...?



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 30** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణల మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి.పూర్తి వివరాల్లోకి వెళితే హుజురాబాద్ నియోజకవర్గం పరిలోగల రెండు మున్సిపాలిటీలు జమ్మికుంట, హుజురాబాద్ కేంద్రల్లలో వైద్యం వ్యాపారంగా మారిపోయింది.గల్లీకో ఆస్పత్రి ఏర్పాటవుతోంది. ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే చర్యలు చేపట్టే అవకాశమే కనిపించడం లేదు. మొత్తంగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.రోగుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేలు పిండుతున్నాయి.ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.కొన్నిసార్లు ఆస్పత్రులకు తూతూ మంత్రముగా తనిఖీలు చేస్తు నోటీసులు పంపుతున్నప్పటికీ స్పందన లేదని తెలుస్తోంది. నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లించి తమ జోలికి రాకుండా చూసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

ఇష్టారాజ్యంగా ఆస్పత్రులు!

జమ్మికుంట కొండూరు కాంప్లెక్స్ హుజురాబాద్ సూపర్ బజార్ రోడ్ లో పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు ఇరుకు గల్లీల్లో, బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాటు

రోగుల ప్రాణాలతో చెలగాటం ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలకు అవకాశం శూన్యం

ప్రభుత్వ నిబంధనలు గాలికి

వైద్యరంగంతో సంబంధం లేని వారూ నిర్వాహకులే ఎటు చూసినా డయాగ్నస్టిక్ సెంటర్లు,ఎక్స్‌రే యూనిట్లు రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహణ

పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు.

హుజురాబాద్ జమ్మికుంట లో కొంతకాలంగా ప్రైవేటు ఆస్పత్రులు విచ్చలవిడిగాఏర్పాటవుతున్నాయిరోడ్లుకిరువైపులా నే కాకుండా గల్లీల్లో సైతం కొలువుదీరుతున్నాయి. కొత్త ఆస్పత్రుల్లో ఎక్కువభాగం ఇరుకైన ప్రదేశాల్లో చిన్న చిన్న భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు.ఆస్పత్రుల నిర్వహణకు అగ్నిమాపక శాఖ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) తప్పకుండా ఉండాలి. సంబంధిత మునిసిపల్ అధికారుల ఆమోదం కూడా ఉండాలి. కానీ వీటిలో వేటికీ సంబంధిత శాఖల నుంచి ఎలాంటి ఎన్‌వోసీలు పొందకుండానే దర్జాగా నడుపుతున్నారు. ఆస్పత్రి ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి కూడా క్లియరెన్స్ ఉండాలి. పోలీసు శాఖ నుంచి కూడా అనుమతి పొంది ఉండాలి. కానీ ఇవేవీ ఉండడం లేదు. ఏదైనా ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైరింజన్ వచ్చే అవకాశం లేదు.ఇతర రక్షణ చర్యలు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు.

తూ తూ మంత్రంగా మార్గదర్శకాలు ?

ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆస్పత్రి ఏర్పాటుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇందుకు గాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750, అదే 50 పడకలపై అయితే రూ.7500, ఇంకా వంద పడకల వరకైతే రూ.10వేలు, 101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200 పడకలకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉంటుంది. 200 పడకల ఆస్పత్రిలో మల్టీస్పెషాలిటీ ఉండాలి. నిపుణులైన వైద్యులుండాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి. ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి.

నిబంధనలు గాలికి..

ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా, అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకురావడానికి, లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైన రోడ్లు కలిగిన చోట వీటినినిర్మించాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా అన్నిరక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి. ఒక వేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో,సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు,అలాగే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శకటం సులువుగా లోపలికి వచ్చే మార్గం, ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో, ప్రధాన రోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు.. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల ఆవాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టు పక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది.

పేరుకే స్పెషలిస్టులు...?

కొత్తగా ఏర్పాటవుతున్న ఆస్పత్రుల్లో ఆయా జబ్బులకు చికిత్స అందించడానికి నిపుణులైన ఫలానా డాక్టర్లు ఉన్నారంటూ బోర్డులు తగిలిస్తున్నారు. అది పేరుకే. అందులో ఎవరూ ఉండరు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రం స్పెషలిస్టులను రపిస్తున్నారు. వారితో చికిత్స చేయిస్తున్నారు. స్పెషలిస్టులు అందుబాటులో లేనప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటు విషయంలో మరో విచిత్రమేమిటంటే.వైద్య వృత్తిలో లేనివారు సైతం పెట్టుబడులు పెట్టి కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు.తమకు అనుకూలమైన ఎంబీబీఎస్ డాక్టర్ల పేర్లు చూపి వారిపేరు మీద ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని రిజిస్టర్ కూడా చేయడం లేదు.

రోడ్లపైన జీవ వ్యర్థాలు !

ఆస్పత్రుల్లోని బయోవ్యర్థాలను పారవేసే విషయంలో కూడా వాటి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. రోగుల చికిత్సలో వాడిన సిరంజీలు, ఇంజక్షన్ బుడ్లు, బ్యాండేజీలను బయట నిర్లక్ష్యంగా పారేస్తున్నారు. విజయటాకీస్ రోడ్డులోని ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు బయో వ్యర్థాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో నింపి బయట పెడితే వీటిని మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది సాధారణ చెత్తతో కలిపి ట్రాక్టర్లలో తీసుకువెళ్లి డంపింగ్ యార్డుల్లో వదిలేస్తున్నారు. సాధారణంగా ఆస్పత్రి వ్యర్థాలను పారవేయడానికి బయోవేస్టేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి.వీటిని సేకరించేందుకు ప్రత్యేకంగా ఉన్న సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలి.అవి ప్రత్యేక వాహనాల్లో బయోవ్యర్థాలను సేకరించి అత్యధిక ఉష్ణోగ్రత వద్ద దహనం చేస్తాయి. ఇందుకు ఆస్పత్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తాయి. ఈ ఫీజును తప్పించుకోవడానికి ప్రైవేటు ఆస్పత్రులు జీవ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్నాయి.

నామమాత్రంగా కమిటీ ?

ప్రైవేటు ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి ఉన్న కమిటీ ఉన్నా లేనట్లే అనే చందంగా ఉంది. కలెక్టర్ చైర్మన్‌గా, డీఎంహెచ్‌వో కన్వీనర్‌గా, సీపీ, అదనపు కలెక్టర్, ఐఎంఏ సభ్యులుగా ఉండే ఈ కమిటీ ప్రైవేటు ఆస్పత్రుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరిగినప్పుడు మాత్రమే ఈ కమిటీ స్పందిస్తోంది. తూతూ మంత్రంగా విచారణ జరుపుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

హుజురాబాద్ డివిజన్ లో కొన్ని క్లినిక్ పేర్లతో పర్మిషన్ తీసుకొని ఇదేచ్ఛగా హాస్పిటల్,సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అని బోర్డు పెట్టుకుంటున్నారు. కనీసం క్లినిక్ పర్మిషన్ కూడా లేకుండా కొన్ని హాస్పిటల్ యజమాన్యం ప్రజలను అధికారులను మోసం చేస్తున్నారు.

# శ్రీ వచ సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతి




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30:**మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మందమర్రి అంగడి బజార్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి శ్రీవచ సేవా సంస్థ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వచ సేవా సంస్థ అధ్యక్షులు ఉప్పలంచి చంద్రకాంత్ మహాత్మా గాంధీకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతజాతి ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు బ్రిటీష్ వలస పాలనను తన సత్యాగ్రహ ఆయుధంతో ఉద్యమించి స్వాతంత్ర సమపార్ధన చేసి భారతీయులందరికీ స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేలా చేసిన మహనీయుడు. మహాత్మా గాంధీ లాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో పుట్టడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీవచ సేవా సంస్థ సభ్యులు కె.మధుకర్, రామునూరి రాజేష్, వ్యాపారస్తులు కె.గంగాజి, లెక్చరర్ నోముల చంద్రశేఖర్ పాల్గొన్నారు.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రీ డివిజన్ బొగ్గుల కుంట రాంకోట్ లో వెల్ నెస్ట్ హెల్త్ క్లబ్ ను ప్రారంభించిన గన్‌ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకురాలు మమతా సంతోష్ గుప్తా వెల్ నెస్ట్ హెల్త్ క్లబ్ నిర్వాహకులు మమతా సంతోష్ గుప్తా ను ఘనంగా సన్మానించారు.

# అంతరించే జాతులలో విలక్షణ జీబ్రాలు

జీవజాతుల్లో ప్రతి జీవికి ఒక ప్రాధాన్యం ఉంటుంది. జీవ వైవిధ్య పరిరక్షణలో అన్ని జీవులు తమ తమ పాత్రను నిర్వహిస్తాయి. భూగోళంపై 8 మిలియన్లకు పైగా వృక్షజంతు జీవరాసులు ఉండవచ్చని, వాటిలో దాదాపు 2 మిలియన్లను జీవరాశులను శాస్త్రజ్ఞులు గుర్తించారని తెలుస్తున్నది. జంతుశాస్త్ర జాబితాలో ఉన్న అత్యల్ప సూక్ష్మజీవుల నుంచి అతి పెద్ద బ్లూ వేల్ వరకు అన్ని జంతువులకు ఒక్కో ప్రత్యేకత ఉన్నది. మానవ తప్పిదాలతో ఈ జీవుల మనుగడకు వందల ఏండ్లు విఘాతం కలిగితే వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ చివరకు అంతరించిపోయిన జంతువుల జాబితాలోకి చేరతాయి. ఇలా ఇప్పటి వరకు అంతరించి పోయిన జీవుల సంఖ్య వేలల్లో ఉండవచ్చని, నేటికీ దాదాపు 905 జీవులు అంతరించిపోవడం జరిగిందని రుజువు చేయబడింది. మరి కొన్ని అరుదైన జీవజాతులు అంతరించడానికి ఎంతో సమయం పట్టదని కూడా హెచ్చరిస్తున్నారు. జీవజాతులు అంతరిస్తూ పోతే, జీవ వైవిధ్యం దెబ్బతిని చివరికి మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా కావడంతో పాటు, మనిషి జాతి కూడా అంతరించే అవకాశాలు లేకపోలేదు. ఆఫ్రికా దేశాల్లో కనిపించే ఒక ప్రత్యేక జంతువులుగా జీబ్రాలకు పేరుంది. నేటి ఆధునిక మానవుడి అతి తెలివితో జీబ్రాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నట్లు, ఒక రకమైన జీబ్రాలు అంతరించే దుస్థితికి చేరాయని జంతు ప్రేమికులు, శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. రోడ్ల వెంట జీబ్రా క్రాసింగ్స్ ఉండడం మనం చూసాం. జీబ్రా జాతులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఏట 31 జనవరి రోజున "అంతర్జాతీయ జీబ్రాల దినం" పాటించుట జరుగుతున్నది. అంతర్జాతీయ జీబ్రాల దినం-2025 ఇతివృత్తంగా "ఏ ఫ్యూచర్ విత్ స్ట్రైప్స్" (చారలతో భవిష్యత్తు) అనబడే అంశాన్ని తీసుకున్నారు. భూగోళంపై ఉన్న విలక్షణ జంతువులుగా జీబ్రాలను గుర్తించారు. నలుపు, తెలుపు చారతో ప్రత్యేకంగా కనిపించే జీబ్రాలు గడ్డిని మేస్తూ అటవీ పర్వత ప్రాంతాల్లో నివసిస్తుంటాయి. కెన్యా, నమీబియా, అంగోలా, దక్షిణ ఆఫ్రికా దేశాల్లో కనిపించే జీబ్రాల సంఖ్య మానవ తప్పిదాలతో క్రమంగా తగ్గుతున్నట్లు గమనించారు. మానవ ప్రమేయంతో జీబ్రాల నివాస ప్రాంతాలను అక్రమించడం, మాంసం/చర్మం కోసం వేట చేయడం, జంతువుల మధ్య మనుగడ పోటీ పెరగడం, జీబ్రాల సంచరించే దారులను మూసి వేయడం, కొన్ని ప్రాంతాల్లో యుద్ధ వాతావరణాలు నెలకొనడం, అవగాహన లోపం లాంటి కారణాలతో వాటి సంఖ్య తరుగుతోంది. ఇప్పటికే 'ఖ్వగ్గా' అనబడే జీబ్రా జాతి 19వ శతాబ్దంలోనే అంతరించింది. నేడు మైదాన ప్రాంత, పర్వత ప్రాంత, గ్రేవీ అనే మూడు రకాల జీబ్రా జాతులు కనిపిస్తున్నాయి. వీటిలో పెద్దగా కనిపించే గ్రేవీ జాతి జీబ్రాలు అంతరించే అంచున ఉన్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. నలుపు, తెలుపు చారలు కలిగిన జీబ్రాలు విలక్షణంగా కనిపిస్తూ తమ ప్రత్యేకతలను ప్రదర్శిస్తాయి. ఒక్కో జీబ్రా చారలు ఒక్కో రకంగా మానవ హస్త రేఖల వలె ఉండడం విశేషం. ఈ చారల సహాయంతోనే అడవిల్లో తమ వెంటపడే సింహాలు, హైనాలు లాంటి మాంసాహార జంతువులకు కనబడకుండా తప్పించుకోగలుగుతున్నాయి. జీబ్రాలు గంటకు 65 కిమీ దూరం ప్రయాణించగలవు. ఇవి అటవీ ప్రాంతాల్లో గుంపులుగా జీవిస్తూ, గడ్డిని తింటూ విత్తనాలను ఇతర ప్రాంతాలకు వెదజల్లుతూ జీవ వ్యవస్థ ఆరోగ్యానికి దోహదపడుతున్నాయి. అంతర్జాతీయ జీబ్రాల దినం వేదికగా జీబ్రాల సంరక్షణ చర్యలు, వాటి ప్రాధాన్యం, జీవ వైవిధ్య అవసరాన్ని వివరించడం, జీబ్రా చారలు కలిగిన వస్త్రాలు ధరించడం, వేటల నిషేధ చట్టాలను పటిష్టంగా అమలు పరచడం, విద్యాలయాల్లో పోటీల నిర్వహణ, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం సముచితంగా ఉంటుంది. జీబ్రా జాతుల మనుగడ కొనసాగే విధంగా ప్రపంచ మానవాళి కృషి చేయాలని కోరుకుందాం.

## భగ్న ప్రేమికురాలు సురయ్య

ఆమె అందంలో అప్సరస. ఆమెది గంధర్వ గానం. ఒకనాడు హిందీ సినీ చిత్ర సీమను మకుటం లేని మహా రాణిగా ఏలింది. నిర్మాతలకు కల్పవృక్ష మైంది. నాటి యువకుల హృదయ సామ్రాజ్ఞిగా నిలిచింది. అత్యంత పారితోషికం తీసుకునే కథానాయకురాలిగా ఉంటూ, ఒక హీరో ప్రేమను చూరగొని, ప్రేమకు మతాలు అడ్డు గోడలైన కారణంగా సినీ జీవితాన్ని వదులు కోవడం కాకుండా, జీవితాంతం అవివాహిత గా ఉండి పోయింది భగ్న ప్రేమికురాలు. ఆమెనే అలనాటి అందాల తార, గాయని సురయ్య.తెరమీద అభినయించే నటీనటులకు గాయనీ గాయకులు నేపథ్యగానాన్ని అందించే ప్రక్రియ ఇంకా ఆరంభంకాని దశలో అందం, అభినయం, సుమధుర గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఏకైక విదూషీమణి సురయ్య. నాలుగో దశకంలో బాలీవుడ్‌ను సురయ్య, నూర్జహాన్‌లనే ఇద్దరూ నట గాయనీ మణులు ఏలేవారు. అప్పటికీ నూర్జహాన్ అనే వర్సటైల్ సింగర్ కమ్ యాక్టరెస్ ఉన్నా అందంలో మాత్రం సురయ్యదే పైచేయి. దేశ విభజన తర్వాత నూర్జహాన్ పాకిస్తాన్‌కు వెళ్లిపోగా, సురయ్యకు తిరుగు లేకుండా పోయింది. 1946 నుంచి 1950 వరకు సురయ్య మకుటంలేని మహారాణిలా బాలీవుడ్‌లో చెలామణి అయింది. 1940వ దశకంలో ఆమె హిందీ తెరపై ఒక సూపర్ స్టార్ అనిపించు కోవడమే కాకుండా నాటి యువకులకు ఓ ఆరాధ్య దేవత. రేడియో కార్యక్రమంలో పాడుతుంటే, ఆమె గురించి తెలుసుకుని నాటి ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్ ఆమెను హిందీ వెండి తెరకు పరిచయం చేశాడట. మీర్జా గాలిబ్' లో ఆమె చౌద్విన్ పాత్ర పోషించడమే కాకుండా ఆమె పాడిన గాలిబ్ గజల్సు విని, చిత్రానికి చూసి నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆమెను "నీవు గాలిబ్ ను పునరుజ్జీవింప చేశావు" అని ప్రశంసించారట. జూన్ 25, 1929లో లాహోర్ నగరంలో జన్మించిన సురయ్య జమాల్ షేక్ చిన్నప్పుడే ముంబాయిలో ఉంటూ కర్దార్ ఫిలిం కంపెనీలో పని చేస్తున్న తన మేనమామ దగ్గరకు వచ్చిన సందర్భంలో, ఆమె సినిమాల్లోకి రావడం యాదృచ్ఛికంగానే జరిగింది. ఓసారి తన అంకుల్‌తో కలిసి తాజ్‌మహల్ సినిమా షూటింగ్‌కు వచ్చిన సురయ్యకు అనుకోకుండానే అందులో ముంతాజ్ మహల్ పాత్ర దొరికింది. పసితనపు ఛాయలు వీడని ఆమెతో శారద సినిమాలో ఓ పాట పాడించి పెద్ద సాహసమే చేశాడు ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్. ఆ పాట భారతదేశ మంతటా మారుమోగింది. దాంతో సురయ్య ఓవర్ నైట్ లో స్టార్ అయింది. మధురాతి మధురంగా గానం...అద్భుతమైన నటన..పాలరాతి శిల్పం లాంటి అందమైన సురయ్య, క్రమేణ నిర్మాతల పాలిటి కల్పవృక్షమయ్యిందంటే అతిశయోక్తి కాదు. 1945 నుండి 1961 దాకా అత్యధిక పారితోషికం తీసుకున్న నటి సురయ్య. తర్వాత సురయ్య వరుసగా సినిమాలలో నటించింది. ఫూల్, విద్య, జీత్, దాస్తాన్, సనమ్, అఫ్సర్ వంటి సినిమాలు సురయ్యకు పేరును, నిర్మాతలకు డబ్బును తెచ్చిపెట్టాయి. నటుడు దేవానంద్ ను సిఫార్సు చేసి, ప్రోత్సాహాన్ని అందించింది. అయన సరసన చాలా చిత్రాలలో నటించి, ఉత్తమ జంటగా గుర్తింపు పొందింది. 1948లో వచ్చిన ప్యార్ కీ జీత్, 1949లో వచ్చిన బడీ బెహన్, దిల్లగీలు బాక్సాఫీసును బద్దలు కొట్టాయి. సొహ్రాబ్ మోదీ దర్శకత్వంలో వచ్చిన మీర్జా గాలిబ్ సినిమా సూపర్ హిటయ్యింది. ఆ సినిమా రెండు జాతీయ అవార్డులను కూడా గెల్చుకుంది. సినిమా చూసిన నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సురయ్యను ఎంతగానో అభినందించారు. అలా తిరుగులేని నటిగా, గాయనిగా పేరు ప్రఖ్యాతులు గడించిన సురయ్య 34 ఏళ్ల వయసుకే ప్రేమ వైఫల్యం కారణంగా అర్థాంతరంగా సినిమాల్లోంచి తప్పుకుంది.1946 లో అన్ మోల్ ఘడీ చిత్రానికి అవార్డు పాటు 1954- మీర్జా గాలిబ్" ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్, 1996- స్క్రీన్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డ్, 1998- ప్రధాని వాజ్ పేయ్ చేతుల ద్వారా సన్మానం, సాహిత్య అకాడమీ అవార్డ్ ఫార్ హర్ పార్టిసిపేషన్ ఇన్ మీర్జ గాలిబ్ బిమల్ రాయ్ మెమోరియల్ అవార్డ్- 1999, దాదాసాహెబ్ ఫాల్కే అకాడెమీ అవార్డ్- 2003, బెస్ట్ ఆన్ స్క్రీన్ బ్యూటీ ఇన్ 100 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఇండస్ట్రీ విత్ ఎత్నిక్ లుక్ అవార్డ్ - 2013 (మరణానంతరం) సొంతం చేసుకుంది. 2013 మేలో కేంద్ర ప్రభుత్వం ఆమె పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. నాలుగు పదుల వయస్సు దాటిన తరువాత దేవానంద్ కు నాటి ప్రముఖ గాయని, నటి సురయాతో కలసి నటించే అవకాశం వచ్చింది. అప్పట్లో దేవానంద్ కంటే కూడా సురయ్యకే స్టార్ డమ్ ఎక్కువగా ఉండేది. నిర్మాతలు, దర్శకులు కూడా అలాగే భావించేవారు. కథల్లో కూడా ఆమె పాత్రలకే ప్రాధాన్యం ఉండేది. వారిద్దరూ కలసి పలు చిత్రాల్లో నటించారు. దేవానంద్, సురయ్య 1948 నుంచి 1951 మధ్య ఆరుచిత్రాలలో కలిసి నటించారు. విద్య (1948), జీత్ (1949), షాయిర్ (1949), అప్సర్ (1950), నిలి (1950), దో సితారే (1951), సనమ్ (1951) లాంటివి బాక్సాఫీస్ హిట్ అయ్యాయి. విద్య (1948) చిత్రం లోని కినారె కినారె చలె జాయెంగె పాట చిత్రీకరణ సమయంలో పడవ మునిగినప్పుడు, నీటిలో పడి మునిగి పోతున్న సురయ్యను దేవానంద్ రక్షించి ఆమెను ప్రేమించాడు. జీత్ చిత్రం చిత్రీకరణ సమయంలో దేవ్ ఆనంద్ తన ప్రేమ వ్యక్త పరిచాడు. కొన్నాళ్ళ పాటు వారి ప్రేమ వ్యవహారం రహస్యంగానే ఉండింది. అయితే వీరి ప్రేమకు సురయ్య తల్లి సానుకూల మయినా, హిందువయిన దేవానంద్ తో పెళ్లేమిటని సురయ్య అమ్మమ్మ తీవ్రంగా నిరసించింది. దేవ్ ఫోన్ చేస్తే పరుషంగా మాట్లాడి, దేవ్ మనసును గాయ పరిచింది. అయినా దేవ్, దివేచా అనే సినీఛాయా చిత్రకారుడి ద్వారా సురయ్యాకు 3000 రూ.లు ఖరీదు చేసే వజ్రపుటుంగరాన్ని పంపితే సురయ్య మహదానంగా స్వీకరిస్తే, తన కథ సుఖాంతమని భావించాడు దేవ్. చనిపోతామని బెదిరించి, సురయ్య ప్రేమకు ఆమె బంధుగణం అడ్డు వచ్చింది. భగ్న హృదయురాలైన సురయ్య, దేవ్ పంపిన ఉంగరాన్ని సముద్రంలో విసిరేసింది. అలా తన ప్రేమను చంపుకుంది. దో సితారె (1951) వీరిరువురూ కలిసి నటించిన చివరి చిత్రం. దో సితారే సినిమా తరువాత ఎన్నడూ వారిద్దరూ కలసి నటించలేదు. సురయ్య జీవితాంతం అవివాహత గానే మిగిలి పోయింది. తనను ప్రేమించిన దేవానంద్ ను వలచిన ఆమె మరొకరితో జీవితాన్ని పంచుకోలేక పోయింది. వివాహం చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగానే గడిపి, సురయ్య తన 75వ సంవత్సరంలో (2004) ముంబాయిలో కన్ను మూసింది. సురయ్య జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం ఓ తపాలా బిళ్ళని విడుదల చేసింది.

## బాలికల సాధికారత కోసం సేవా భారతి రన్ కార్యక్రమం

### ఫిబ్రవరి 02న... రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ ,అండగా నిలిచిన పలు కార్పొరేట్ కంపెనీలు

హైదరాబాద్, జనవరి 29: సమాజ సేవకు, సంక్షేమానికి అంకితమైన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ, సేవా భారతి తన వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' 9వ ఎడిషన్ ను 2025 ఫిబ్రవరి 02 ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, టీ షర్ట్స్, బిబ్స్ ను ఫ్రీడమ్ ఆయిల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జీ ఎం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ స్వప్న మహేరియా, ప్రసన్న కాంత్, సేవా భారతి ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుమలత, సంయుక్త కార్యదర్శి జయప్రద, సైబరాబాద్ సేవా భారతి అధ్యక్షురాలు ఉషా అయ్యర్, రన్ అంబాసిడర్ సరిత నర్మెట్ట, శ్రీనివాస్ తాడూరి, అఖిల్ తదితరులు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి, చేతన్ మాట్లాడుతూ, ఈ రన్ లో పాల్గొనేందుకు ఇప్పటికే 10 వేల మంది తమ పేరు నమోదు చేసుకున్నారన్నారు. సామాజిక బాధ్యతగా సేవా భారతి సంస్థ సేవలకు సహకారంగా ఉంటున్న%శీ%దుకు గర్వపడుతున్నామన్నారు. స్వప్న మహేరియా, ప్రసన్న కాంత్ లు మాట్లాడుతూ, సేవా భారతి సేవలను కొనియాడారు. బాలికల సాధికారత కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. అందుకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. జయప్రద దేవి మాట్లాడుతూ, 2004 లో కేవలం 11 కేంద్రాలతో ప్రారంభమై, ఇవ్వాళ 300 కిషోరీ వికాస కేంద్రాలను ఏర్పాటు చేశాం అన్నారు.

డాక్టర్ సుమలత మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అవసరాలను బట్టి వివిధ రంగాల్లో సేవా భారతి సేవలు అందిస్తున్నది. కిషోరీ వికాస యోజన తో సేవా భారతి చదువు, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యంలో తోడ్పాటు ఇస్తున్నాం. సేవా భారతి 300 బస్తీల్లో 20 ఏళ్లుగా పని చేస్తోంది. ఇలాంటి వాటితోనే సమాజంలో మార్పు సాధ్యం. ఫిబ్రవరి 2న, గచ్చిబౌలి లో జరిగే 9వ విడత రన్ ఫర్ గర్ల్ చైల్డ్, మరియు ఫిబ్రవరి 1న అద్భుతంగా ఉండే ఉడాన్ ఉత్సవంలో పాల్గొనాలని, అదే ఉత్సవంలో రన్నర్స్ కు టీ షర్ట్స్, బిబ్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవాభారతి కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ లోని మురికి వాడల్లోని ఆడపిల్లల అభ్యున్నతికి కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు ప్రతి ఏడాది 10 వేల మంది బాలికలకు సాధికారత కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 2030 నాటికి లక్ష మంది ఆడపిల్లలకు భవిష్యత్ ప్రణాళికల ద్వారా సాధికారత సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ రన్ కు సహకరిస్తున్న ఫ్రీడమ్ ఆయిల్, గ్లోబల్ డేటా, ఇన్ఫోసిస్, పాల్ టెక్, జీఈపీ, హెల్త్ ఎడ్జ్, ఫిల్ట్రేషన్ గ్రూప్, %ఖూ%, సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్, బీడీఎల్ వంటి సంస్థలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా తర్వాత జరిగే "రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్" కార్యక్రమంలో పాల్గొనాలని వివిధ కార్పొరేట్ సంస్థలను కోరారు. నిరుపేద ఆడపిల్లల భవిష్యత్ ను మార్చే లక్ష్యానికి సేవాభారతి కట్టుబడి ఉందని, మా లక్ష్యానికి 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం నిదర్శనమన్నారు.

అలాగే 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమానికి



దాతలు, రన్నర్లు అధికారిక వెబ్సైట్: www.runforagirlchild.org ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సేవాభారతి ఇతర సభ్యులు పిలుపునిచ్చారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు అపర్ణ గారిని o91 98480 34767 సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## నేడే ఖమ్మం జిల్లా మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్





**ఖమ్మం ప్రతినిధి జనవరి 30 (ప్రజాబలం)** ఖమ్మం మాంట్ ఫోర్ట్ హై స్కూల్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ నేడు జరగబోవు సందర్భంగా ఈరోజు మాంట్ ఫోర్ట్ స్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు ఆటలతో ఆనందోత్సవా లతో బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఆటల పోటీలను తమ గురువుగారైన రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ (84 సంవత్సరములు)తలమల రాయప్ప ప్రారంభించినారు వారిని ఘనంగా పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ శాలువతో సత్కరించినారు రాయప్ప గారు మాట్లాడుతూ ఈ స్కూలు గత 60 సంవత్సరాల్లో వేలాది మంది పేద ప్రజలకు విద్యాదానం చేసిందని వారు నేడు చాలా ఉన్నత స్థాయిలో కలెక్టర్లు, సైంటిస్టులు డాక్టర్లు మేధావులను అందించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావు కోశాధికారి రమేష్ బాబు, హైదరాబాద్ నుండి వచ్చిన ఎన్ఐఎన్ సైంటిస్టు అ ర్లప్ప, బడే మురళి పెద్ది హైగ్రీవ మానుకొండ శివకుమార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ డిస్క్ త్రో షాట్ పుట్ గెలుపొందిన వారికి రేపు బహుమతి ప్రధానం చేయబడును అని తెలిపారు

# నామినేటెడ్ పోస్టులకు కండిషన్స్...

విజయవాడ, జనవరి 30, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికే రెండు విడతల్లో దాదాపు 80 పోస్టులను భర్తీ చేసిన సీఎం చంద్రబాబు..ఇప్పుడు మిగిలిన నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 11వందల ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్న చంద్రబాబు..పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని..పనితీరు ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు చంద్రబాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు పార్టీ..క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.టీడీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఇక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు సీఎం. ఎమ్మెల్యేలం..ఎంపీలం అయిపోయాం కాబట్టి ఇక కార్యకర్తలతో పనిలేదని అనుకోవద్దని.. కష్టపడిన క్యాడర్, లీడర్‌కు న్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులు భర్తీ ఉండాలన్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది కూటమి సర్కారు. అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పలు కీలక శాఖల కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారుఇలా ఆశావహులు లిస్ట్ చాలా పెద్దగా ఉంది. కూటమిలోని మూడు పార్టీల నుంచి నామినేటెడ్ పోస్ట్ కోసం పోటీ పడుతున్న నేతలు..ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలు, టికెట్ త్యాగం చేసిన లీడర్లు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారు..పార్టీ పదవుల్లో కీలక పోస్టులు దక్కించుకునేదెవరో మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# వైసీపీకి దిశా,నిర్దేశం ఎవరు..

విజయవాడ జనవరి 30, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈనెల 31న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.. ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండటంతో.. చంద్రబాబు ఎంపీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఏవిధంగా కేటాయింపులు ఉంటాయి..? వాటిమీద ఎలా స్పందించాలి.? బడ్జెట్‌పై చర్చలో ఎలా వ్యవహరించాలి..? ఎలాంటి అంశాలు లేవనెత్తాలి..? అనే విషయాలపై గైడెన్స్ ఇచ్చారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఈ ఐదేళ్లలో కచ్చితంగా శంకుస్థాపన చేసేలా ఎంపీలంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించేలా ప్రయత్నించాలన్నారు.ఎంపీలతో చంద్రబాబు మీటింగ్‌లో? అమరావతి, పోలవరం కీలకమైన ప్రాజెక్టులే ప్రధానంగా ప్రస్తావనకొచ్చినట్టు తెలుస్తోంది. గత బడ్జెట్‌లోనే పోలవరం కోసం 12 వేల కోట్ల పైచిలుకు నిధులు కేటాయించింది కేంద్రం. కానీ.. చివరి డీపీఆర్‌ను ఆమోదించి ఆ మేరకు నిధులు విడుదల చేసేలా కార్యాచరణ ఉండాలి? పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో చివరి పైసా వరకూ తమదే బాధ్యత అని ఇటీవలే హోంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. అటు.. అమరావతి మౌలిక సదుపాయాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్రానికి నిధులు రావాల్సిన నిధులు, తీసుకురావాల్సిన విధానంపైనా పార్టీ ఎంపీలకు డైరెక్షన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు..ఇక టీడీపీ సంగతి అటుంచితే? వైసీపీలో కేంద్ర బడ్జెట్ సమావేశాలపై ఎలాంటి ఊసు లేదు. వైసీపీ ఎంపీలతో అధినేత భేటీ అయ్యిందీ లేదు. ఎంపీలకు దిశానిర్దేశం, గైడెన్స్ అన్న మాటలు అస్సలేలేవు. అసలేంటి వైసీపీలో ఏం జరుగుతోంది?? కీలక బడ్జెట్ టైమ్‌లోనూ కామ్‌గా ఉండటమేంటి?? అంటూ పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్.ఇక విజయసాయి రెడ్డి రాజీనామాతో వైసీపీ కాస్త డల్ అయినట్లు తెలుస్తోంది. మూడేళ్లు ఉండగానే రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. అంతేకాదు పార్టీకి కూడా గుడ్‌బై చెప్పేశారు. అయితే పార్లమెంట్ సెషన్స్‌లో విజయసాయిరెడ్డి కీలకంగా వ్యవహరించేవారు. పార్లమెంట్‌లో వైసీపీకి టీమ్ లీడ్‌గా ఉండేవారు. ఇప్పుడాయన లేకపోవడం వైసీపీ పెద్దలోటే అయినప్పటికీ? ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు. వైసీపీ ఎంపీలను ఎవరు లీడ్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది?!రాజ్యసభలో 11 మందిగా ఉండే వైసీపీ టీమ్ ఇప్పుడు ఏడుకి పడిపోయింది. అంతకుముందు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయగా? తాజాగా విజయసాయిరెడ్డి పార్టీని వీడటంతో ఆ సంఖ్య ఏడుకి తగ్గింది. ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, నిరంజన్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు.

మరి వీరిలో ఎవరు విజయసాయిరెడ్డి పాత్ర పోషిస్తారు?? పార్టీ గొంతును ఎవరు గట్టిగా వినిపిస్తారన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.మొత్తంగా? బడ్జెట్ సెషన్స్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఏపీలోని పార్టీలని ప్రిపేర్ అవుతుంటే? వైసీపీలో మాత్రం నిర్లిప్తత కనిపిస్తోంది. ఇప్పటివరకు పార్టీ అధినేత ఎంపీలతో భేటీ కాకపోవడం, దిశానిర్దేశం చేయకపోవడం చర్చనీయాంశమైంది.

# పెట్టుబడులు.. కట్టుకథలా...

హైదరాబాద్, జనవరి 30, స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు ఇటీవల జరిగింది. ఈ సదస్సుకు భారత్ నుంచి పలు రాష్ట్రాల ప్రతినిధులు వెళ్లారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు వెళ్లారు. ఇక ఏపీ నుంచి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌తోపాటు అధికారులు వెళ్లారు. అయితే ఇరు రాష్ట్రాలకు వచ్చిన పెట్టుబడులు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.దావోస్‌లో ఏటా జనవరిలో ప్రపంచ వాణిజ్య సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు భారత్‌తోపాటు ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతిధులు వెళ్తారు. పెట్టుబడులను ఆకర్షిస్తారు. తద్వారా దేశ అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఈ సదస్సుకు ప్రతినిధులు వెళ్తున్నారు. అయితే రెండేళ్లుగా దావోస్ సదస్సులో తెచ్చిన పెట్టుబడులపై ఇరు రాస్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవలో రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ వెళ్లొచాయి. ఈ పర్యటన తర్వాత ఇరు రాష్ట్రాలకు వచ్చిన పెట్టబడిపై తీవ్ర చర్చ జరుగుతోంది. దేశం నుంచి వెళ్లిన రాష్ట్రాల్లో మహారాష్ట్రకు అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఏపీకి ఎలాంటి పెట్టుబడులు రాలేదు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీకి ఎందుకీ దుస్థితి అని నెటిజన్లు నిలదీస్తున్నారు.ఇక దావోస్ పెట్టుబడులపై తెలంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో తలో విధంగా స్పందించాయి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సాదించిన అతిపెద్ద విజయం ఈ దావోస్ పర్యటన అని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈమేరకు ప్రెస్‌మీట్ పెట్టి మరీ రూ.1.80 లక్షల కోట్ల పెటుట్బడులు సాధించామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ ఇంత భారీగా పెట్టుబడులు రాలేదని తెలిపారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ అనుకూల మీడియా కూడా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయని ప్రచారం చేస్తున్నాయి. ఇక ఏపీ విషయంలో మాత్రం మీడియా భిన్నంగా స్పందిస్తోంది. ఈ పత్రిక కథనాలు చూస్తేనే తెలంగాణకు, ఏపీకి పెట్టుబడులు ఎలా వచ్చాయో సులభంగా అర్థమవుతుంది. తెలంగాణ ఎడిషన్‌లో దావోస్ ధమాకా అనే శీర్షికతో కథనాలు ప్రచురించాయి. దుమ్మురేపిన తెలంగాణ బృందం అంటూ మరో పత్రిక కథనం ఇచ్చింది. ఇక ఏపీలో ఇవే పత్రికలు మళ్లీ ఏపీ బ్రాండ్, పేరుతో కథనం ఇచ్చింది. దావోస్ సదస్సులో బయటపడ్డ మన ఎనర్జీ అని మరో కథనం వచ్చింది. ఏపీలో పరిశ్రమల స్థాపనకు అనుకూలతను సీఎం చంద్ర బాబు, మంత్రి లోకేశ్ వివరించారని ఇచ్చారు. దీంతోకట్టు కథలు అల్లుతున్నారని జనం మండిపడుతున్నారు.పత్రికల కథనాలు ఎలా ఉన్నా.. ఏపీ మంత్రి లోకేశ్ మాత్రం దావోస్ పర్యటనపైస్పందించారు.దావోస్‌లో పెట్టుబ డులకు ఒప్పందాలు జరగవని, కేవలం చర్చలు మాత్ర్మే జరుగుతాయని వెల్లడించారు. దీంతో గొప్పలు చెప్పడంలో తండ్రికి మించిన తన యుడిగా లోకేశ్ తయారయ్యాడని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ మాత్రానికి దావోస్ వెళ్లడం దేనికి అని కూటమి నేతలు కూడా గుసగుస లాడుతు న్నారు. ఎలాంటి ఒప్పందాలు చేసుకోక పోవడం ఏంటని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ సాధించిన పెట్టుబడులను ఏపీ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది.

# అమల్లోకి వాట్సప్ సేవలు

నెల్లూరు, జనవరి 30, ఆంధ్రప్రదేశ్ మరో కీలక సంస్కరణను అమలు చేసేందుకు సిద్ధమైంది. దేశంలో తొలిసారిగా...ప్రభుత్వ పౌరసేవలు, ప్రజల నుంచి వినతులు స్వీకరణ, అవసరమైన సమాచారం అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించనుంది. జనవరి 30 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయిజ వాట్సాప్ సేవలను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. తొలివిడతలో 161 ప్రభుత్వ సేవలు అందుబాటులో తీసుకురానున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. వెరిఫైడ్ ట్యాగ్ తో అధికారిక వాట్సాప్ నంబర్‌ను అందుబాటులో తెస్తామన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు.ఈ విధానంలో ప్రభుత్వం నేరుగా ప్రజలకు సమాచారం అందిస్తుంది. వాట్సాప్ అకౌంట్ లో భారీవర్షాలు, వరదల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటన, విద్యుత్ అంతరాయం. పిడుగులు పడే అవకాశం, మీ ప్రాంతంలో జరిగే అభివృద్ధి పనులపై సమాచారాన్ని ఒకేసారి కోట్ల మందికి వాట్సాప్ ద్వారా చేరవేయనుంది.ప్రజలు తమ సమస్యలపై వినతులు, ఫిర్యాదులు చేయవచ్చు. ప్రభుత్వ నెంబర్ కు మెసేజ్ చేస్తే, వెంటనే వారికి ఒక లింక్ పంపిస్తారు. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నెంబర్, అడ్రస్, సమస్యలను టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నెంబర్ ఇస్తారు. దీని ఆధారంగా వారి సమస్య పరిష్కారం ఎంత వరకూ వచ్చిందో చెక్ చేసుకోవచ్చు. తమ ప్రాంతంలోని డ్రైనేజీ కాలవల లీకేజీలు, రహదారుల గుంతలు ఫొటోలు తీసి పంపవచ్చు. వాతావరణ కాలుష్యంపై వాట్సాప్ లో ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలుచేసే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, లబ్ధి గురించి వాట్సప్ నెంబర్ కు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సాప్‌లో తెలుసుకోవచ్చు. మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోవచ్చు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులను అధికారిక వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. అలాగే ట్రేడ్ లైసెన్సులు పొందవచ్చు. దేవాలయాల్లో దర్శన టికెట్లు, వసతి బుకింగ్, విరాళాలు పంపడం చేయవచ్చు. అదే విధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు వాట్సాప్ ద్వారా పొందవచ్చు."దేవదాయ, ఇంధనం, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన 161 ప్రభుత్వ సేవలు రేపటి నుంచి వాట్సాప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. దేశంలోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ 22న మెటా సంస్థతో ఒప్పందం చేసుకున్నది. ధ్రువపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది ఇక ప్రజలకు తప్పుతుంది"– సీఎం చంద్రబాబు

# ఒక్కొక్కొ వివాదంలో ఇరుక్కుంటున్న వైసీపీ నేతలు

కాకినాడ, జనవరి 30, అయిదేళ్ల పాలనతో అనేక అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీలో ముఖ్య నాయకులందరూ కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అవుతున్నారు. వైసీపీ మౌత్ పీస్‌లా పనిచేసి టీడీపీ, జనసేన అధినేతలతో పాటు, ఆ పార్టీల ఇష్టానుసారం నోరుపారేసుకున్న వారంతా.. ఇప్పుడు ఒకొక్క వివాదంలో ఇరుక్కుంటూ కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే అలాంటి వారికి సొంత పార్టీ నుంచి ఎలాంటి మద్దతు లభించడం లేదంట. ఎవరిపై వచ్చిన ఆరోపణలకు వారే సమాధానాలు ఇస్తున్నారు తప్ప పార్టీలో ఇతర నేతలు మాత్రం వారికి సపోర్ట్‌గా మాట్లాడటం లేదట. దీంతో అసలు పార్టీలో ఏం జరుగుతుందో అర్థం కాక కేడర్ గందరగోళంలో పడుతోందంట. అసలు వైసీపీ పెద్దల మౌనం వెనుక.ప్రభుత్వం మారినప్పటి నుంచి పలువురు వైసీపీ ముఖ్య నేతలు రకరకాల ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తూ.. కేసుల చట్రంలో ఇరుక్కుంటున్నారు. పార్టీలో కీ లీడర్ విజయసాయిరెడ్డి దగ్గరి నుంచి రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా వంటి ముఖ్య నేతలు వివిధ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జగన్‌కు సలహాదారుడిగా వ్యవహరించిన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్‌లు కూడా అరెస్టుల భయంతో కోర్టు మెట్లు ఎక్కుతున్నారు. అయితే ఆయా నేతలపై ఆరోపణలు వచ్చిన సమయంలో ఎవరికీ వారే బయటకు వచ్చి అసలేం జరిగిందనే దానిపై వివరణలు ఇచ్చుకోవాల్సి వస్తుంది.అంతే తప్ప ఎక్కడా కూడా ఒకరికి మద్దతుగా మరొకరు మాట్లాడిన సందర్భాలు కనపడటం లేదు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు మాత్రమే వివరణలు ఇచ్చుకుంటున్నారు. మామూలుగా ఏ పార్టీలో అయినా అధికారం ఉన్నా లేకపోయినా ఆరోపణలు ఎదుర్కునే నాయకులకు మద్దతుగా పలువురు నేతలు బయటకు వచ్చి మాట్లాడతారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కూడావిమర్శలను తిప్పికొట్టడానికి నాయకులంతా మీడియా ముందు ప్రత్యక్షమయ్యేవారు. కానీ ఓటమి తర్వాత వైసీపీలో అలాంటి సిట్యువేషన్ లేకపోవటం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఉన్న గోడౌన్‌లో వేల బస్తాల రేషన్ బియ్యం మాయమయ్యాయి. దానిపై ప్రభుత్వం కేసు పెట్టింది. పౌరసరఫరాల అధికారుల ఫిర్యాదు మేరకు గోడౌన్ యజమాని జయసుధపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడమే కాకుండా, ఆమెను అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని పేర్ని నాని ఆయన కుమారుడు కిట్టుకు కూడా నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లటం.. వారు లేకపోవటంతో నోటీసులు ఇంటికి అంటించి వెళ్ళటం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.అప్పట్లో నాలుగు రోజులు ఎవరికి అందుబాటులో లేని పేర్ని నాని వైసీపీ సెంట్రల్ ఆఫీస్ లో సడెన్ ఎంట్రీ ఇచ్చారు. జరిగిన పరిణామాలపై మీడియా ముందుకు వచ్చిన పేర్ని నాని.. వ్యక్తిగతంగా కక్ష తీర్చుకోవాలంటే తన సతీమణిని విడిచిపెట్టి, తనను అరెస్టు చేసుకోవచ్చన్నారు. తనను కట్టుకున్న నేరానికి నా భార్య వ్యక్తిత్వ హననానికి గురవుతుందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు.

టెక్నికల్‌గా తమ బాధ్యత లేకున్నా.. నైతికంగా బాధ్యత వహిస్తూ అధికారులు చెప్పినట్లుగా జరిమానా చెల్లించామన్నారు. తమ కుటుంబం ఎటువంటి తప్పు చేయలేదని తన తల్లి మీద ఒట్టేసి చెబుతున్నానన్నారుతమపై కక్ష కట్టి తన భార్య, గోడౌన్ ఇన్‌చార్జి మీద కేసు నమోదు చేశారన్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్తే రకరకాల కుట్రలు చేశారని పేర్ని నాని ఆరోపించారు. అధికారులు అడిగినట్లు జరిమానా కట్టాక కూడా క్రిమినల్ కేసులు పెట్టడం సివిల్ సప్లైస్ చరిత్రలోనే లేదన్నారు. పేర్ని నాని వరుస పరిణాలమాలపై మీడియా సమావేశం అనంతరం కూటమి నేతలు ఆయనకు గట్టిగానే కౌంటర్ లు ఇవ్వటం స్టార్ట్ చేశారట. మంత్రులు నాదెండ్ల మనోహర్ తో పాటు కొల్లు రవీంద్ర సహా టీడీపీ నేతలు ప్రభాకర్ రెడ్డి, బుద్దా వెంకన్న తదితరులు పేర్ని నానిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గతంలోనే తమను టార్గెట్ చేసి కేసులు పెట్టించినప్పుడు ఏమైందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్నినాని కేనా పెళ్లాం పిల్లలు.. తమకు లేరా అని కూటమి నేతలు ఫైర్ అయ్యారు. మంత్రిగా ఉన్నప్పుడు పేర్నినానికి ఆడవాళ్లు గుర్తుకురాలేదా అంటూ సెటైర్లు వేశారు. కూటమి నేతలు ఒకరి తర్వాత మరొకరు వరుసగా టార్గెట్ చేస్తుండటంతో పేర్ని నాని సైలెంట్ అయిపోవాల్సి వచ్చింది. అయితే కూటమి నేతలు వరుసబెట్టి నానిపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నా వైసీపీ నుంచి ఇతర నేతలు ఎవరూ ఈ విషయంలో రియాక్ట్ కాలేదు.. వైజాగ్ లో ప్రెస్ మీట్ పెట్టిన బొత్స సత్యనారాయణ హైదరాబాద్ లో ప్రెస్ మీట్లు పెట్టిన బుగ్గన, శ్రీకాంత్ రెడ్డి కానీ చిత్తూరులో మాట్లాడిన ఎంపీ మిథున్ రెడ్డి కానీ.. ఇతర సీనియర్లు కూడా వారు మాట్లాడాలనుకున్న విషయాలను మాట్లాడారే తప్ప నాని అంశాన్ని ప్రస్తావించలేదు.గతంలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామక?ష్ణారెడ్డి వంటి నేతలు ఆరోపణలు ఎదుర్కొన్న సమయంలో కూడా.. ఎవరిపై వచ్చిన ఆరోపణలకు వారే సమాధానాలు చెప్పారే తప్ప ఇతర వైసీపీ నేతలెవ్వరూ వారికి సపోర్ట్‌గా బయటకు రాలేదు.. ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న తమ నేతలకు సొంత పార్టీ వారే అండగా నిలబడకపోవడం వైసీపీ శ్రేణులకు మింగుడు పడటం లేదంట. దాని గురించి ప్రస్తావిస్తే వైసీపీ అధిష్టానం మాత్రం అవసరమైన సమయంలో అందరూ కచ్చితంగా స్పందిస్తారని చెబుతోందట.పార్టీ లీడర్ల నుంచి క్యాడర్ వరకు ఎవరికైనా ఏ ఇబ్బంది వచ్చినా వారికి పార్టీ అండగా ఉంటుందని జగన్ బయటకు వచ్చినప్పుడల్లా చెప్పి వెళ్తున్నారు. పార్టీలో ప్రతీ ఒక్కరూ ముఖ్యమేనని అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి పోతున్నారు .. ఆయన మాట్లాడం కాదుకదా పార్టీలో ఒకరికి మద్దతుగా మరొకరు స్పందించడం మానేశారు. దాంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల విషయంలో అసలు పార్టీ లైన్ ఏంటనేది స్పష్టత రాకపోవడం పార్టీ వర్గాలను అయోమయానికి గురిచేస్తోందట. పార్టీలోని కీలక నేతలకే దిక్కులేక పోతే ఇక తమను పట్టించుకునేదెవరని? వైసీపీ శ్రేణులు బెంబేలెత్తి పోతున్నాయంట.

# క్యాడర్ కు అండగా పార్టీ

అనంతపురం, జనవరి 30, టీడీపీ అధినేత చంద్రబాబుకు, జగన్ కు మధ్య తేడా చాలా ఉంది. చంద్రబాబుకు ఎన్నికల్లో గట్టెక్కడం ఎలాగో తెలుసు. అలాగే జనాలను ఎన్నికల సమయంలో వాగ్దానాల ద్వారా తనకు అనుకూలంగా మలచుకునేందుకు అవకాశముంది. అదే క్యాడర్ విషయంలో మాత్రం అది కుదరని పని. తమ పార్టీ అధికారంలోకి వస్తే చాలు అని భావించి అన్నింటికీ తెగించి పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేస్తారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టిగా నిలబడేది వాళ్లే. ఓటర్లను పోలింగ్ కేంద్రాలను తరలించేది వాళ్లే. అలాగే ప్రజలను చైతన్యవంతుల్ని చేయడంతో పాటు ప్రభుత్వంపై విమర్శలను తిప్పికొట్టడంలో క్యాడర్ ముందుంటుంది. అందుకే ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా అందుకు క్యాడర్ పాత్రను ఎవరూ కాదనలేరు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు క్యాడర్ ను పట్టించుకోలేదు. పూర్తిగా సంక్షేమ పథకాలను మాత్రమే ఆయన అమలు చేయగలిగారు. అంతేకాదు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో క్యాడర్ కనుమరుగై పోయింది. ప్రజలు కూడా పార్టీ క్యాడర్ ను పట్టించుకోలేదు. వారి మాటలకు గ్రామ స్థాయిలో విలువ లేకుండా పోయింది. గ్రామంలో జెండా పట్టుకుని తిరిగిన వాళ్లను జనం లెక్క చేయకపోవడం సహజంగా ఇగో దెబ్బతింటుంది. ప్రజలు పట్టించుకుంటే, నాయకత్వం తమకు బాధ్యతలు అప్పగిస్తే ఎప్పటికైనా లీడర్లుగా ఎదుగుతామని క్యాడర్ తెగించి పోరాడుతుంది. కానీ జగన్ చేసిన తప్పుతోనే మొన్నటి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ క్యాడర్ దూరంగా ఉంది. వాలంటీర్లు ఉద్యోగులు కాబట్టి వారు సహజంగా పట్టించుకోలేదు కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇప్పటి వరకూ వాలంటీర్లను అస్సలు పట్టించుకోలేదు. ఎన్నికలకు ముందు పదివేల రూపాయలు నెలకు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన చంద్రబాబు అసలు వారిని కొనసాగించే ఉద్దేశ్యంలో కూడా లేరు. ఆ వ్యవస్థ వల్ల ఉపయోగం లేదన్న భావనకు చంద్రబాబు వచ్చారు. అందించే పింఛన్లు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నెల మొదటి రోజే పంపిణీ చేస్తుండటంతో వాలంటరీ వ్యవస్థ గురించి కూడా జనం పెద్దగా పట్టించుకోవడం లేదు. పైగా టీడీపీ క్యాడర్ కు గ్రామ స్థాయి నుంచి పలుకుబడి పెరిగింది. వారి వద్దకు సిఫార్సుల కోసం వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీంతో పాటు కోటి మంది సభ్యత్వాన్ని చేర్పించడంలోనూ క్యాడర్ సక్సెస్ అయిందనే చెప్పాలి.ఇక చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అలాగే ఉచిత ఇసుక ద్వారా క్యాడర్ లబ్దిపొందుతుంది. మద్యం దుకాణాలను కైవసం చేసుకుని ఆర్థికంగా టీడీపీ క్యాడర్ ప్రయోజనం పొందుతుంది. మరొక వైపు రహదారి మరమ్మతు పనుల విషయంలోనూ క్యాడర్ కే ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికి తోడు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ వస్తు?న్నారు. ఇలా జగన్ చేసిన తప్పులను చంద్రబాబు మాత్రం చేయడం లేదు. క్యాడర్ తనకు రక్షణ అని ఆయనకు తెలుసు. రేపటి ఎన్నికల్లోనూ గెలుపు సాధ్యంకావాలంటే వారిని కాపాడుకోవడమే మంచిదన్న చంద్రబాబుఆలోచన ఆయన అనుభవం నుంచి వచ్చిందే. అందుకే జగన్ అలా అయిపోయారు.. చంద్రబాబు ఇలా వ్యవహరిస్తున్నారు.

# తమ్ముళ్ల మధ్య తారాస్థాయికి యుద్ధం

తిరుపతి, జనవరి 30, తంబళ్లపల్లె నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి జయచంద్రారెడ్డి వర్సెస్ తెలుగు తమ్ముళ్ల మధ్య యుద్ధం తారా స్థాయికి చేరింది. చంద్రబాబుపై రాళ్ల దాడి చేయడంతో పాటు యువ నేత నారా లోకేష్‌పై బూతు పురాణంతో విరుచుకుపడిన వ్యక్తులను పార్టీలోకి చేర్చుకుంటున్న ఇన్చార్జ్‌పై తంబళ్లపల్లె తమ్ముళ్లు రగిలిపోతున్నారంట. రాష్ట వ్యాప్తంగా కూటిమి ప్రభంజనం వీడిననప్పటికీ తంబళ్లపల్లెలో టీడీపీ ఓటమికి పెద్దిరెడ్డి కుటుంబంతో జయచంద్రారెడ్డి చేసుకున్న లోపాయికారీ ఒప్పందమే కారణమని పార్టీ శ్రేణులు విమర్శిస్తున్నాయి. అయితే పార్టీ ఇన్చార్జ్ మాత్రం తనను సొంత వారే వెన్నుపోటు పొడిచారని ఆరోపిస్తున్నారు. ఎవరి వాదనలు ఎలా ఉన్నా ప్రస్తుతం అక్కడ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయాడంటున్నారు. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీలో వర్గ విబేధాలు తారాస్థాయికి చేరాయి. తంబళ్లపల్లె నియోజవర్గం తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీకి బలమైన నియోజకవర్గాల్లో ఒకటిగా ఉండేది. కాని ప్రస్తుతం సరైన నాయకుడు లేని పరిస్థితి ఎదుర్కొంటోంది. 2009లో లక్ష్మి దేవి కూమారుడు ప్రవీణ్ కూమార్‌రెడ్డి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. అయితే మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డితో పాటు ప్రవీణ్ కూడా వైసీపీలో చేరిపోయారు. 2014లో వైసీపీ తరపున పోటీచేసిన ప్రవీణ్ ను అప్పుడే టిడిపిలో చేరిన శంకర్ యాదవ్ ఓడించారుసరిగ్గా అప్పుడే మాజీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చూపు తంబళ్లపల్లెపై కూడా పడింది. 2019లో శంకర్ యాదవ్ పై వైసిపి అభ్యర్థిగా పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచారు. అ ఎన్నికల్లో ఓటమి తర్వాత తంబళ్లపల్లెలో టీడీపీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. పెద్దిరెడ్డి పెత్తనానికి దడిచి జిల్లా అగ్ర నాయకులు కనీసం అటు వైపు దృష్టి సారించలేదంటారు. గత ఎన్నికల ముందు అభ్యర్థి విషయంలో చివరి దాకా అగినా.. అధిష్టానం చివరికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కాదని జయచంద్రారెడ్డికి టికెట్ ఇచ్చింది. జయచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని శంకర్ వర్గం వ్యతిరేకించింది. ఎన్నికల్లో జయచంద్రరెడ్డి రెడ్డి ఓడిపోయారు. అంతకు ముందు ఎన్నికల్లో సాధించిన మెజార్టీలో నాలుగో వంతు మెజార్టీ సాధించిన పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి రెండో సారి ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి నుంచిజయచంద్రరెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు శంకర్ అనుచరులకు ఇప్పుడు లోకల్ టీడీపీ కేడర్ కూడా తోడైంది. ఈ మధ్య రెండు వర్గాల మధ్య అధిపత్యపోరు పిక్స్ చేరిందంటున్నారు. ముఖ్యంగా జయచంద్రరెడ్డి తీరును అసలు తమ్ముళ్లు తట్టుకోలేక పోతున్నారంట.

2019 ఎన్నికల్లో దాదాపు 47 వేల ఆధిక్యతతో గెలిచిన పెద్దిరెడ్డి తమ్ముడు గత ఎన్నికల్లో పది వేల మెజార్టీతో గట్టెక్కారు. దానికి పెద్దిరెడ్డి ఫ్యామిలీతో జయచంద్రారెడ్డి చేసుకున్న లోపాయికారీ ఒప్పందమే కారణమన్న ఆరోపణలున్నాయి. దానికి తగ్గట్లే ఎన్నికల తరువాత పెద్దిరెడ్డి అనుచరులను ఆయన పార్టీలో చేర్చుకోవడం మొదలెట్టారు. తంబళ్లపల్లెలో చంద్రబాబుపై రాళ్ళ దాడి చేసివారికి సైతం టీడీపీలో చేర్చుకుని ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో జయచంద్రరెడ్డి తీరుపై పార్టీ పెద్దలకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశారంట. ఇన్‌చార్జ్‌గా ఆయన్ని తప్పించాలని డిమాండ్ చేస్తున్నారంట. ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తంబళ్లపల్లె సెగ్మెంట్లో పోటాపోటీగా ఫ్లెక్సీలు వెలిశాయి. జయచంద్రారెడ్డి వర్గం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను అయన వ్యతిరేకవర్గం చింపేయడంతో.. శంకర్ వర్గం తెచ్చిన భారీ కేక్ ను నేల పాలు చేసారు జయచంద్రారెడ్డి వర్గీయులు. ఇరు వర్గాలు రోడ్డున పడి కొట్టుకునే స్థితికి రాగా వారిని సముదాయించడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ఎన్నికల ముందు శంకర్‌యాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన స్థానిక కేడర్ ఇప్పుడు జయచంద్రారెడ్డి తీరు నచ్చక శంకర్‌తో కలసి అడుగువేస్తున్నారంట. జయచంద్ర రెడ్డి మాత్రం ఎవరు ఎన్ని చెప్పినా వినకుండా వైసీపీ మద్దతుదారులకే సహాయం చేస్తున్నారని ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినబడుతున్నాయి. ఎన్నికల ముందు పెద్దిరెడ్డితో లోపాయికారీ ఒప్పందం గురించి ఆరోపణలు ఎదుర్కొన్న జయచంద్రారెడ్డి ఎన్నికల తర్వాత కూడా అదే తీరు ప్రదర్శిస్తుండటంపై తెలుగుతమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో అక్రమ కార్యకలాపాలు పెరిగాయని దానికి కారణం జయ చంద్రారెడ్డి వెంట తిరుగుతున్న వైసీపీ మద్దతు దారులే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు పై అంగల్లలో రాళ్లతో దాడి చేసిన వారికి సైతం ఆయన రక్షణగా ఉంటూ పచ్చ కండువా కప్పి తన వెంట తిప్పుకుంటున్నారంట. మొత్తం మీద టిడిపిలోని గొడవలను వైసీపీ శ్రేణులు తెగ ఎంజాయ్ చేస్తున్నాయంట.

# ఢిల్లీలో యమునానదే ఎన్నికల అంశం..

న్యూఢిల్లీ, జనవరి 30, (న్యూస్ పల్స్) ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఇదే ఊపులో పంజాబ్ లోనూ గెలుపును సొంతం చేసుకుంది. ఐతే ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో దూకుడు మొదలుపెట్టింది. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో హుందాగా మాట్లాడతాడని పేరుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈసారి ఎందుకో లైన్ తప్పినట్టు కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో తన పార్టీ చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక.. పక్క రాష్ట్రమైన హర్యానాపై తీవ్రమైన విమర్శలు చేశారు.. హర్యానాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సంచలన విజయం సాధించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ కొనసాగుతున్నారు. అయితే హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహించే యమునా నదిలో హర్యానా ప్రభుత్వం ప్రమాదకరమైన కలుషితాలను కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దీంతో ఒకసారి గా రాజకీయంగా దుమారం చెలరేగింది. అరవింద్ ఆస్థాయిలో ఆరోపణలు చేయడంతో.. దానిని తిప్పి కొట్టడానికి హర్యానా ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ రంగంలోకి దిగారు. వెంటనే యమునా నదిలోకి దిగి నీటిని తాగి.. కేజ్రీవాల్ కు షాక్ ఇచ్చారు. " యమునా నదిలో విషపూరిత వ్యర్థాలను కలుపుతోందని మా ప్రభుత్వం మీద అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. నేను ఇప్పుడు ఆ నీటిని తాగాను. ఆరోపణలు చేసిన వ్యక్తి తదుపరిగా ఏం మాట్లాడతారో నేను చూడాలని భావిస్తున్నానని" నాయబ్ సింగ్ వ్యాఖ్యానించారు. యమునా నదిలో హర్యానా ప్రభుత్వం విషపూరిత పదార్థాలు కలుపుతోందని కేజ్రీవాల్ ఆరోపించిన నేపథ్యంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. "అరవింద్ చేసిన ఆరోపణలు దేశానికే అవమానకరం.. హర్యానాలో ఉన్న ప్రజల బంధువులు ఢిల్లీలో నివసిస్తున్నారు. అలాంటిది సొంత ప్రజలు తాగే నీళ్లల్లో విషం ఎందుకు కలుపుతారు. యమునా నదిలో నీటిని న్యాయమూర్తులు, దౌత్యవేత్తలు, పేద ప్రజలు తాగుతున్నారు. ఆ నీటిని నేను కూడా తాగుతున్నాను. అలాంటిది హర్యానా ప్రభుత్వం యమునా నీటిలో విషాన్ని ఎందుకు కలుపుతుందని" ప్రధాని ప్రశ్నించారు. మరోవైపు యమునా నదిలో విష పదార్థాలు కలుపుతోందని హర్యానా ప్రభుత్వంపై అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. సోనే పాట్ ప్రాంతంలో బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు అరవింద్ కేజ్రీవాల్ పై కేసు నమోదు చేశారు. మరి ఇప్పటికైనా ఈ వివాదం ముగుస్తుందో? లేక ఇంకా కొనసాగుతుందో? వేచి చూడాల్సి ఉంది.

# వేములవాడ లో తృటిలో తప్పిన పెను ప్రమాదం

**బీభత్సం సృష్టించిన టిప్పర్ లారీ**

**విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టి దూసుకెళ్లిన టిప్పర్**

**తిప్పాపూర్ లో ఓ దుకాణంతోపాటు ఐదు బైక్ లు ధ్వంసం**

**ఆపే ప్రయత్నం చేసిన డ్రైవర్ రాష్ డ్రైవింగ్ తో ఆగకుండా వెళ్ళిన వైనం**

**దారికి అడ్డంగా భారీ గేట్లు పెట్టి ఆపే ప్రయత్నం చేసిన ఆగకుండా డ్రైవ్ చేసిన డ్రైవర్**

**చివరకు మూలవాగు వద్ద డివైడర్ ను ఢీకొట్టి ఆగిపోయిన టిప్పర్**

**అర్ధరాత్రి జరిగిన ఘటనతో తృటిలో తప్పిన ప్రాణనష్టం**

వేములవాడ లో తృటిలో పెను ప్రమాదం తప్పింది. టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసి, బీభత్సం సృష్టించాడు. అర్ధరాత్రి జరిగిన ఘటన కావడంతో దారిలో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. వేములవాడ నుంచి తిప్పాపూర్ వైపు వెళ్ళె టిప్పర్

మొదట బైపాస్ రహదారి మహాలక్ష్మి వీధిలోని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. స్థంభం విరిగి విద్యుత్ వైర్లు కిందపడ్డాయి. ఎవరు అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. టిప్పర్ లో స్థంభం పడగా డ్రైవర్ ఆగకుండా ముందుకు దూసుకెళ్ళాడు. స్థంభం రోడ్డుపై రాక్కుంటు వెళ్ళడం నిప్పు రవ్వలు ఎగిసిపడ్డాయి. స్థానిక యువకులు పోలీసులు ఆపే ప్రయత్నం చేసిన ఆగకుండా తిప్పాపూర్ లో కదిరే రాజమల్లయ్య కన్సల్టెంట్ దుకాణంలోకి దూసుకెళ్ళింది. దుకాణంతోపాటు ఐదు బైక్ లు ధ్వంసం అయ్యాయి. అయినా ఆగకుండా వెళ్ళాడు. చివరకు పోలీసులు, యువకులు వెంబడించి దారికి అడ్డంగా భారీ గేట్లు పెట్టి ఆపే ప్రయత్నం చేసిన ఆగకుండా డ్రైవ్ చేశాడు డ్రైవర్. చివరకు డివైడర్ ను ఢీకొట్టి టిప్పర్ ఆగిపోవడంతో డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తు దిగేలా గుణపాఠం చెప్పారు. అర్ధరాత్రి కావడంతో ఎవరు దారిలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని భావిస్తున్నారు. లేకుంటే నిత్యం భక్తులతో రద్దీగా ఉండే వేములవాడలో పగటిపూట అయితే భారీగా ప్రాణనష్టం జరిగేదని భావిస్తున్నారు. మద్యం మత్తులో రాష్ డ్రైవింగ్ చేసిన డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం

యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నేటికీ 420 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని భువనగిరిలో గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి వినతిపత్రం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంతవరకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకపోవడంతో వారు నిరసన చేపట్టారు. విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి గాంధీ జయంతి లోగా నైన హామీలన్నీ పూర్తి చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

## విశాఖలో కేంద్ర మంత్రి కుమారస్వామి పర్యటన

విశాఖ ఎయిర్ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మరియు స్టీల్ మంత్రి కుమారస్వామి గురువారం చేరుకున్నారు.. విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి స్టీల్ ప్లాంట్ కు బయలుదేరిన అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. మంత్రికి మంత్రికి ఎయికం పోర్టు లో పలువురు బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు.

# అన్నీ దేశాల్లోను అక్రమ వలసలే

అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి' అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. . దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభించింది. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు. అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు. తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు..ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా.

ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీలైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెను సవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం. దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం. అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు.

అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా. దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా.

ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.

# డొనాల్డ్ ట్రంప్ కాల్స్...



న్యూఢిల్లీ, జనవరి 30, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యాం అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ జనవరి 27న ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ స్వయంగా ఎక్స్‌లో షేర్ చేసుకున్నారు. ఇప్పుడు వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రిపబ్లిక్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. 47వ అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జన్మతః పౌరసత్వం రద్దు చేశారు. అక్రమంగా అమెరికాలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. ఇక అనేక నిర్ణయాలతో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఐరన్ డోమ్ నిర్మాణానికి కూడా ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలో వారం తర్వాత అమెరికా కొత్త అధ్యక్షుడికి భారత ప్రధాని నరేంద్రమోదీఫోన్ చేశారు. కీలక అంశాలపై చర్చలు జరిపారు. ట్రంప్ 2.0 అడ్మినిస్ట్రేషన్‌లో అమెరికా?భారత్ సంబంధాలు మరింత బలపడతాయని మోదీ ఆకాంక్షించారు. రెండోసారి యూఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శ్రేయస్సు, శాంతితోపాటు భద్రత కోసం కృషి చేస్తామని చెప్పారు. వాణిజ్య సమస్యలు, ఇమ్మిగ్రేషన్ విధానాలపై ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ ఇరు దేశాల మధ్య సంబంధాలను ఇవి ప్రభావితం చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ట్రంప్‌తో చర్చించిన అంశాలను మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. అమెరికాతో సంబంధాల గురించి అందులో ప్రస్తావించారు. రెండు పక్షాలూ ఉపయోగకరమైన, నమ్మకమైన పార్ట్‌నర్‌షిప్‌ను నిర్మించడానికి కట్టుబడి ఉన్నాయని తెలిపారు. టెక్నాలజీ, వాణిజ్యం, డిఫెన్స్, ఇన్వెస్ట్‌మెంట్, ఎనర్జీ వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునే మార్గాలపై ట్రంప్‌తో చర్చించినట్లు వివరించారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లోని పరిస్థితులు సహా ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. త్వరలో ఇద్దరూ కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇక మోదీ, ట్రంప్ చర్చలపై తాజాగా వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపైనీ చర్చ జరిగిందని తెలిపింది. రెండు దేశాల పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ చర్చించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. అమెరికా తయారు చేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారని ప్రకటించింది. ఇరు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యంపైనా చర్చించినట్లు వివరించింది. ఈ ఏడాది భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఫోన్‌కాల్స్‌లో చర్చించారు. ఫిబ్రవరిలో అమెరికా రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించారు. ఈమేరు ఇద్దరూ వైట్‌హౌస్‌లో చర్చిస్తారని తెలిపింది.

## బేగంపేటలో

## కాలేజీ విద్యార్థుల అందోళన

సికింద్రాబాద్.. బేగంపేటలోని ప్రైవేట్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళన కు దిగారు. ఇంగ్లీష్ లెక్చరర్ నాగేంద్ర మాల కు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ విద్యార్థులు నిరసన చేపట్టారు. క్లర్కు స్వామి ,ఇన్చార్జి ప్రిన్సిపల్ రజినీలు తనను వేధిస్తున్నారని ఇంగ్లీష్ లెక్చరర్ నాగేంద్ర మాల ఆరోపించారు. జనవరి 25 న క్లర్క్ స్వామి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ రజినీ లు తన వీడియోలు రహస్యంగా తీశారని ఆరోపించారు. ఇదే విషయమై 27 న బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలైన నాగేంద్ర మాల కు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ విద్యార్థులు, ఎస్ ఎస్ యు ఐ నాయకుల నిరసన కు దిగారు. తన పట్ల కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై ఆమె తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తనకు న్యాయం చేయాలని తన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బడ్జెట్ కసరత్తు షురూ...

న్యూఢిల్లీ, జనవరి 30, (న్యూస్ పల్స్) ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రెస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు.

ఏడాది మీ వేతన సంపాదన 10లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది. సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహుర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది.

ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీట వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్?పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది. జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది ఉఆఖకి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది. మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపధ్యంలో అందరి దృష్టి ఇప్పుడు ఓూఖపైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని? కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు. రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది. వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు. ప్రజల్లో ఉన్న ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు, మార్కెట్‌లో డిమాండ్‌ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తులు చేస్తున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఫిబ్రవరి ఒకటి విడుదల ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అసలు పాయింట్..!

# గులాబీ బ్యాక్ స్టెప్ ఎందుకో



హైదరాబాద్, జనవరి 30, ఉద్యమకాలం నుంచి? నేటిదాకా, ఎన్నికలేవైనా, ఉప ఎన్నిక ఏదైనా.. పోటీకి సై అంటూ దూకుడుగా ముందుకొచ్చే గులాబీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. ధోరణి మార్చేసినట్టు కనిపిస్తోంది. ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ.. మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు.. త్వరలో జరగునన్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు. ఏ ఎన్నికలైనా సవాల్‌గా తీసుకుని పోరాడే తెలంగాణ భవన్ ఉరఫ్ బీఆర్ఎస్ భవన్.. కీలకమైన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైనా కామ్‌గానే ఉంది. పోటీకి దూరమన్నట్టుగా పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపుతోంది. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు దృష్టి పెట్టాయి. అయితే, మొన్నటి దాకా రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలకి దూరంగా ఉండే అవకాశాలు కనబడుతున్నాయి. ఇప్పటికే పలువురు అశావాహులు సొంతంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. పార్టీ నుంచి మాత్రం ఎక్కడా అధికారిక సమావేశం జరగలేదు. ఉత్తర తెలంగాణలో 40 నియోజకవర్గాలను కవర్ చేసే ఈ ఎమ్మెల్సీ స్థానంలో.. బీఆర్ఎస్‌కు గట్టిపట్టే ఉంది. ప్రతీ ఎన్నికల్లో కారు దూకుడు.. ఒక రేంజ్‌లో కనిపించేది. ఒకరకంగా చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణలో ఇది అత్యంత కీలకమైన ఎన్నికగా చెప్పొచ్చు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుల నియోజకవర్గాలు సైతం.. ఈ ఎమ్మెల్సీ పరిధిలోనే ఉన్నాయి. అయినా సరే, పోటీ విషయంలో మాత్రం ఆ పార్టీ స్పష్టత ఇవ్వడం లేదు. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్ కూడా అన్నివిధాలా సన్నద్ధమవుతోంది, రేపోమాపో అభ్యర్థిని ప్రకటించి కార్యక్షేత్రంలోకి దిగబోతోంది. అయితే, బీఆర్ఎస్‌లో మాత్రం చడీచప్పుడు లేదు. నామమాత్రపు చర్చ కూడా పార్టీలో జరగడం లేదంటే.. ఈ ఎన్నికల్లో గులాబీ దళం పోటీకి దూరంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు కూడా.. మాటవరసకైనా ఎమ్మెల్సీ ఎన్నికల ఊసెత్తలేదు. నేతలతోనూ చర్చించలేదు. అశావాహులు తనను కలిసి, అవకాశం ఇవ్వాలని కోరినా, ఎలాంటి సమాధానం ఇవ్వలేదట. ఈ మూడు స్థానాల పరిధిలో.. బీఆర్ఎస్‌కు భారీగా ఆశావహులున్నారు. వేల సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. మరి, పార్టీ పోటీకి దూరంగా ఉంటే.. వాళ్లంతా ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియని పరిస్థితి. మద్దతుదారులు ఓకే.. ఆశావహుల పరిస్థితే అగమ్యగోచరంగా మారేలా ఉంది. పార్టీ హైకమాండ్ సంకేతాలతో కొందరు సైలెంట్‌గా ఉంటే.. మరికొందరు మాత్రం ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. పార్టీ ఇన్వాల్వ్‌మెంట్ లేకుండానే.. ఎన్‌రోల్‌మెంట్ చేయించారు. అయితే, వరుస పోరాటాలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బీఆర్ఎస్.. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెనకడుగు వేయడం ఆ పార్టీ శ్రేణుల్ని తీవ్రంగా నిరుత్సాహపరుస్తోందట. దూకుడు మీదున్నప్పుడు సడెన్‌గా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పార్టీకి మైనస్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఓడినా, గెలిచినా? పోటీచేసి తీరాలని మెజార్టీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయి. కాబట్టి, గెలిచి తీరాలన్న సంకల్పంతో కాంగ్రెస్, బీజేపీలు పనిచేస్తున్నాయి. మరి, పోటీ విషయంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గడం నిజమే అయితే.. ఆ పార్టీ మంచి అవకాశాన్ని వదులుకున్నట్టేనన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. రెండు జాతీయ పార్టీలు సై అంటుంటే.. రాష్ట్రంలో బలమైన ఒకేఒక్క స్థానిక పార్టీ బీఆర్ఎస్ మాత్రం నై అంటుండటం ఆసక్తి రేపుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# ఖైదీలకు ఉపాధి - జైలుకు ఆదాయం?

కరీంనగర్, జనవరి 30, పూజలకు ఉపయోగించి పూలు, వాడిపోయి పనికిరాని పూలు సువాసనలు వెదజల్లే అగరుబత్తులుగా మారుతున్నాయి. పుష్పాలతో అగరుబత్తీలు తయారు చేసే సరికొత్త ఒరవడికి జైళ్ల శాఖ శ్రీకారం చుట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో వాడిన పూలతో అగరబత్తులు తయారు చేయాలని జైళ్ల శాఖ సంకల్పించి ప్రయోగాత్మకంగా కరీంనగర్ జిల్లా జైలులో ప్రారంభించారు. తయారు చేస్తున్న అగరు బత్తుల తయారీకి వాడిన పూలు, ఇతర పదార్థాలు వాడుతున్నారు. అత్తుక్కోవడానికి యారయార పౌడర్, మండడానికి రాళం పొడి (కర్పూరం పొడి), చెక్కపొడి, పూలను ఎండబెటి పౌడర్ కలుపుతున్నారు. ఖైదీలతో మ్యానువల్ మిషన్ ద్వారా రోజుకు 2500 నుంచి 3000 వరకు అగరుబత్తులు తయారు చేయిస్తున్నారు. భవిష్యత్తులో ఆర్డర్లు పెరిగితే ఆటోమేషన్ మిషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని జైళ్ల శాఖ భావిస్తుంది. జైలుతో తయారు చేసే ప్యాకెట్ లో 65 నుంచి 70 అగరుబత్తులు ఉంటుండగా, ప్యాకెట్ ధర రూ.50 ఉంటుందిజైళ్లశాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులలో రసాయనాలు వాడకుండా సహజసిద్ధంగా తయారు చేస్తుండడంతో చాలా మంది వాడుతున్నారు. అగరుబత్తులు కూడా రసాయనాలు, ఇతరత్రా ఏమీ కలపకుండా ఆలయాల్లో పూజకు వినియోగించిన పూలను సేకరించి వాటితో తయారు చేస్తున్నారు. వాడిన పూలను ఎండబెట్టి, పొడి చేసి వాటితో సహజమైన పదార్థాలు కలిపి అగరబత్తులు తయారు చేస్తున్నారు. ఆలయాల నుంచి పూల సేకరణకు దేవాదాయశాఖ నుంచి అనుమతి తీసుకోనున్నట్లు తెలిసింది. ఇటీవల కరీంనగర్ జైలు సందర్శనకు వచ్చిన జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా అగరుబత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ పమేలా సత్పతికి జైలులో తయారైన అగరుబత్తులు అందజేశారు. వీటిని మార్కెట్ లో ప్రవేశపెట్టడంతో పాటు ఇతర జైళ్లలోనూ అగరుబత్తుల తయారీ కేంద్రాలు ప్రారంభిస్తామని, వీటికి మంచి డిమాండ్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యాసంస్థలకు బెంచీలు, డెస్క్ లు, షాంపులు, సబ్బులు, ఫినాయిల్, ఇంట్లో ఉపయోగపడే వస్తు సామగ్రి, తదితర వస్తువులను జైళ్ల శాఖ ఖైదీలతో తయారు చేయిస్తుంది. కరీంనగర్ తో పాటు అన్ని జైళ్లలో వస్తువుల తయారీతో పాటు పెట్రోల్ బంక్ నిర్వహిస్తూ ఖైదీలకు ఉపాధి చూపించడంతో పాటు ఆదాయం సమకూర్చుకుంటుంది. మార్కెట్లో లభించే వస్తువులతో పోల్చితే తక్కువ ధర ఉండడం, నాణ్యత పాటించడంతో జైళ్లలో తయారైన వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. రాష్ట్రంలోనే మొదటగా కరీంనగర్ జైలులో వాడిన పూలతో అగరు బత్తులు తయారీ జరుగుతుందని జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆలయాల్లో పూజలకు ఉపయోగించిన వాడిపోయిన పూలను సేకరించి ఎండబెట్టి, సహజ సిద్ధమైన పదార్థాలు కలుపుతూ అగర్ బత్తులు తయారు చేస్తుండడంతో ఆధరణ లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోగాలు చేసి ఖైదీలకు ఉపాధి కల్పించడంతోపాటు ఆదాయాన్ని పెంచుకొని ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు తెలిపారు.

# కమలం... అదిరిపోయే వ్యూహం....

హైదరాబాద్, జనవరి 30,తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బలం పెంచుకుంటోంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 40 స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన చెప్పుకోదగ్గ స్థానాలు దక్కలేదు. ఆ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసారిగా పార్టీ పుంజుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఆరు స్థానాలతో గెలిచే అవకావముంటుందని చాలా మంది రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే బీజేపీ ఎనిమిది స్థానాలు సాధించి ప్రజలు మద్ధతు తమ వైపు ఉందని ప్రూఫ్ చేసుకుంది ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకున్నాయి. అయితే అప్పటి నుంచి బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. ఇతర పార్టీల కార్యకర్తలను పెద్ద ఎత్తున బీజేపీలో చేర్చుకుంటుంది. త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలనే గెలివాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల సారథ్యంలో బీజేపీ నేతలు జనాల్లోకి పార్టీ తీసుకెళ్లేందుకు శ్రమిస్తున్నారు. త్వరలో జరగబోయే శాసనమండలి, గ్రామ పంచాయతీ ఎన్నికలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళు న్నారుశాసనమండలిలో బలం పెంచుకునేలా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. త్వరలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు కైవసం చేసుకునేందకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ సెగ్మెంట్లకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్, ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకిత ఉందనే ప్రచారాన్ని మొదలుపెట్టింది. మంచి అవకాశాన్ని వదులుకోవద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులతో చెప్పుకొస్తుంది. మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించేలా శాయశక్తులా కష్ట పడాలని అధిష్టానం కోరుతున్నది. అంతే కాకుండా వారం రోజుల్లో ప్రచార కమిటీలు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా బాధ్యులను నియమించుకునేందకు కసరత్తు కూడా ప్రారంభించనుంది. కాగా.. పార్టీ తరపున ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పులి నరోత్తం రెడ్డి, కరీంనగర్- నిజామాబాద్ ? ఆదిలాబాద్- మెదక్ టీచర్ సెగ్మెంట్ కు ముల్క కొమురయ్య పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. అభ్యర్థులంతా తమ నియోజకవర్గాల పరిధిలో ప్రచారం మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే.. టీచర్లు, గ్రాడ్యుయేట్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బీజేపీ అభ్యర్థుల విజయం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే పలు సార్లు బీజేపీ సమావేశాలు నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లతో సమావేశించింది. బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేదంర్, కాసం వెంకటేశ్వర్లు, మనోహర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, తదితర కీలక నాయకులతో సమావేశం నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకెళ్తోంది.

## మన భారతదేశ జాతీయ పక్షిగా అందాల హరివిల్లు లాంటి మయూరం ఎంపిక చేసి నేటికి 62 ఏళ్లు



నెమలి చాలా అందమైన పక్షి, నెమలికి చాలా పొడవైన అతి అందమైన రంగురంగుల తోక ఉంటుంది. తన తోకను పూర్తిగా విసనకర్ర మాదిరిగా తెరిచి, నాట్యం చేస్తుంటే నెమలి ఎంతో రాజసంగా కనిపిస్తుంది. జాతీయ పక్షి హోదాకు తగినట్లుగానే కనిపిస్తుంది. 4 అడుగుల పొడవు ఉండే ఈ తోకలో ఆకుపచ్చని ఈకలు వాటి మధ్యలో నీలపు రంగు కళ్ళు, కళ్ళ చుట్టు రాగి మరియు గోధుమ రంగు మిశ్రపు అంచులు ఉంటాయి. నెమలి శరీరం ఆకుపచ్చ, నీలం రంగుల మిశ్రమం లో ఉంటుంది. దీని తల మీద కిరీటం లాంటి పింఛం (కుచ్చు) ఉంటుంది. పొడవాటి తోక మాత్రం మగపక్షికీ ఉండడం మరో విశేషం. ఆడ నెమలి గోధుమ రంగులో ఉండి నీలం, ఆకుపచ్చ మచ్చలు హృదయ భాగంలో కలిగి ఉంటుంది. విశ్వంలోని అందాన్నంతా తనలో దాచుకున్న నెమలిని భారతప్రభుత్వం జాతీయ పక్షిగా ప్రకటించింది. 1963లో జనవరి 31న ఈ ప్రకటన జరిగింది. అంటే నేటికి సరిగ్గా 62ఏళ్లు పూర్తౌందన్న మాట.. ఈ సందర్భంగా ఆ మయూరం గురించి కొన్ని విషయాలు తెలుసుకోండి. రానురాను తగ్గుతూ వస్తున్న నెమళ్ల సంఖ్య. 2011తో పోలిస్తే ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో జీవిస్తున్న నెమళ్లు. వేటగాళ్ల దెబ్బకు నెలకు దాదాపు 10 నుంచి 20 నెమళ్లు ప్రాణాలు విడుస్తున్నాయి. నెమళ్లు సాధారణంగా అటవీప్రాంతంలో 20సంవత్సరాలు బతుకుతాయి. వీటిన ప్రత్యేక శ్రద్ధతో పెంచితే.. 40 నుంచి 50 సంవత్సరాలు ఢోకా లేకుండా చక్కగా జీవనకాలాన్ని పెంచొచ్చు. కొన్ని నెమళ్లు తెలుపు రంగులోనూ ఉంటాయి. వీటినే శ్వేత మయూరాలంటారు. ఆహారంగా ధాన్యపు గింజలు, పండ్లు, క్రిమికీటకాలు, చిన్నపాములు, పురుగులను తీసుకునే నెమళ్లు. ఆడ నెమళ్లు 96 సెంటీమీటర్ల దాకా పొడవు, 4 కిలోల బరువు ఉంటాయి. మగ నెమళ్లు 2. 12 మీటర్ల పొడవు, 5 కిలోలకు పైగా బరువుంటాయి. ఆడనెమళ్లు రెండేళ్ల నుంచి రోజుకొక గుడ్డు 10రోజుల పాటు పెడతాయి. గుడ్లని పొదగడానికి 30 రోజుల సమయం తీసుకుంటాయి. వేసవిలో మాత్రం నెమలికి ఈకలు రాలిపోవడమే కాకుండా గుడ్లను పొదిగే అవకాశం కూడా ఉండదు.

## సత్యం, అహింస గాంధీ జీ ఆయుధాలు....
## మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా ఎంజీ రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తలసాని మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ జీ ఆయుధాలు. జాతివివక్ష, అంటరానితనానికి పోరాడిన మహనీయుడు గాంధీ. మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చి జాతిపిత గా నిలిచారని కొనియాడారు.

# టెన్త్ పరీక్షలకు అంతా సిద్దం

## సర్కారీ స్కూళ్లలో అడిషనల్ క్లాసులు

వరంగల్, జనవరి 30, తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వారికి సాయంత్రం వేళల్లో స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకం ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానుంది. ఫిబ్రవరి ఒకటి నుంచి మార్చి 20 వరకు సాయంత్రం వేళల్లో పిల్లలకు స్నాక్స్ ఇస్తారు. దాదాపు 38 రోజుల పాటు ఈ పథకం అమలులో ఉంటుంది. పరీక్షల వేళ పిల్లలకు స్టడీ అవర్స్ ఉంటాయి. సాయంత్రం ఇంటికి వెళ్లి స్నాక్స్ తినే టైంలో స్కూల్‌లో ఉంటున్నారు. అందుకే వారికి స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మెనూ ఏంటన్నది మాత్రం తెలియడం లేదు. దీన్ని కూడా మధ్యాహ్నం భోజనం వండే వాళ్లకే ఇస్తారా లేకుంటే పూర్తి బాధ్యత ఉపాధ్యాయులకే అప్పగిస్తారా అనేది తేలాల్సి ఉంది. మార్చి 21వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 2 వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రోజూ ఉదయం 9.30 కి మొదలయ్యే పరీక్షలు మధ్యాహ్నం 12.30కి ముగుస్తాయి. ఈ పరీక్షల్లో కూడా ప్రభుత్వం కీలక మార్పులు చేర్పు చేసింది. గ్రేడింగ్ విధానంతోపాటు ఇంటర్నల్ మార్కుల పద్ధతిని కూడా తీసిపారేసింది. అంటే ఈసారి జరిగే పరీక్షలు పూర్తిగా వంద మార్కులకు జరగనున్నాయి. మరో వైపు తెలంగాణలో పదోతరగతి విద్యార్థులకు ప్రీ-ఫైనల్ పరీక్షల తేదీలను పాఠశాల విద్యాశాఖ ఖరారు చేసింది. ఈ మేరకు జనవరి 23న పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకాకం విద్యార్థులకు మార్చి 6 నుంచి ప్రీ-ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 15తో పరీక్షలు ముగియనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. అయితే ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను మాత్రం గంటన్నర వ్యవధిలోనే నిర్వహించనున్నారు. ఇక పదోతరగతి వార్షిక పరీక్షలను మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలివే..

? మార్చి 6: ఫస్ట్ లాంగ్వేజ్
?మార్చి 7: సెకండ్ లాంగ్వేజ్
? మార్చి 10: థర్డ్ లాంగ్వేజ్
? మార్చి 11: మ్యాథమేటిక్స్
? మార్చి 12: ఫిజికల్ సైన్స్
? మార్చి 13: బయోలాజిక్ సైన్స్
? మార్చి 15: సోషల్ స్టడీస్

మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షల షెడ్యూలును ఇప్పటికే విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 26న మ్యాథమెటిక్స్, మార్చి 28న ఫిజికల్ సైన్స్, మార్చి 29న బయలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 3న ఓరియంటెల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 4న ఓరియంటెల్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

పరీక్షల పూర్తి షెడ్యూలు ఇలా..

మార్చి 21: ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు)
మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్ (హిందీ)
మార్చి 24న ఇంగ్లిష్
మార్చి 26న మ్యాథమెటిక్స్
మార్చి 28న ఫిజికల్ సైన్స్
మార్చి 29న బయోలాజికల్ సైన్స్
ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్.

ఏప్రిల్ 3న ఓరియంటెల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్(గూూఅ) విద్యార్థులకు మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్), ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు థియరీ పరీక్ష.
ఏప్రిల్ 4న ఓరియంటెల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్(గూూఅ) విద్యార్థులకు మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

# అక్రమ మందు నిల్వలపై డీసీఏ దాడులు

నిజామాబాద్, జనవరి 30, తెలంగాణ రాష్ట్రంలోని సెకింద్రాబాద్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తెలిపారు. ఈ దాడి శుక్రవారం ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతంలోని సిద్ధి శ్రీధర్ క్లినిక్‌లో నిర్వహించారు. ఈ దాడిలో 27 రకాల మందులు, ముఖ్యంగా యాంటీబయోటిక్స్, యానల్జిసిక్స్, స్వాధీనం చేసుకున్నారు. ఈ మందులు సరైన లైసెన్స్ లేకుండా నిల్వ చేయడం ద్వారా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టాన్ని ఉల్లంఘించారని అధికారులు తెలిపారు. అధికారులు స్వాధీనం చేసిన మందులను స్వాధీనం చేసుకుని, మరింత విచారణ చేపట్టారు. అనుమతులు లేకుండా మందులను సరఫరా చేసే డీలర్ల పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఇంకొక దాడిలో ఆఅం అధికారులు కొన్ని ఆయుర్వేద మందులను తప్పుదారి పట్టించే ప్రకటనలతో మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. భవాని ఫార్మాస్యూటికల్స్ కంపెనీ తయారు చేసిన 'దవ-టోన్ సిరప్'ను కిడ్నీ రాళ్లను చికిత్స చేయడానికి అని, మన్‌ఫర్ ఆయుర్వేద డ్రగ్స్ కంపెనీ తయారు చేసిన 'శతాపుష్ప ఫ్రూట్ చూర్ణ'ను జ్వరం చికిత్స చేయడానికి అని, ఆల్నా బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన 'కార్డిఫోలియా టాబ్లెట్లు'ను జ్వరం చికిత్స చేయడానికి అని తప్పుదారి పట్టించే ప్రకటనలతో మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రకటనలు డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్స్) చట్టం, 1954ను ఉల్లంఘిస్తున్నాయి.అధికారులు స్పష్టంగా తెలిపారు, నిర్ధారణ చేయని వైద్య ప్రకటనలను ప్రచారం చేయడం చట్టవిరుద్ధం, ఈ చట్టం ప్రకారం శిక్షించబడుతుంది. ఈ దాడులు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో నిర్వహించారు. విచారణ పూర్తైన తర్వాత, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడతాయని అధికారులు తెలిపారు

# సంజయ్ టార్గెట్

## గద్దరా... ఈటెలా.,....

హైదరాబాద్, జనవరి 30, తెలంగాణ గట్టుపై ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఏడాది కాలంగా నడుస్తోన్న ట్రయాంగిల్ పొలిటికల్ ఫైట్‌లో భాగంగా ప్రతీ టాపిక్‌ను టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మార్చేస్తున్నారు నేతలు. ఇప్పుడు లేటెస్ట్‌గా గద్దర్‌కు పద్మ అవార్డుపై నైజాం గడ్డ మీద హైవోల్టేజ్ పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. గద్దర్‌కు ఎందుకు పద్మ అవార్డు ఇవ్వరంటూ కేంద్రాన్ని..సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తే..సెంట్రల్ మినిస్టర్ బండిసంజయ్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి తూటా పేల్చేశారు.గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం..ఆయన మావోయిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి, ఎంతోమంది చావులకు కారణమయ్యాడు అంటూ బాంబ్ పేల్చారు. బరాబర్ నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు అవార్డు ఇచ్చేదే లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో గద్దర్ సెంట్రిక్‌గా బండి సంజయ్ కామెంట్స్ బేస్‌గా తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది.గద్దర్‌కు పద్మ అవార్డులపై బండి సంజయ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా కంటిన్యూ అవుతున్నాయి. సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే సంజయ్ మాట్లాడారా లేదా ఏదైనా వ్యూహం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వబోమన్న సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అస్త్రంగా మలుచుకుంటోంది.గద్దర్‌కు అవార్డు ఇవ్వరు కానీ..వామపక్ష భావజాలం ఉన్న ఈటలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇస్తారు..పైగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్ పేరును పరిశీలిస్తారా అంటూ ..హస్తం పార్టీల నేతలు గళమెత్తుతున్నారు. దీంతో గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఏమో గానీ..అటు ఇటు తిరిగి ఈటలకు బాణం ఎక్కుపెట్టినట్లైందన్న టాక్ వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వ్యాఖ్యలకు సమాధానంగా బండి సంజయ్ మాట్లాడిన మాటలు..బీజేపీలోని ముఖ్యనేతకు తాకాయన్న చర్చ జరుగుతోంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కసరత్తు క్లైమాక్స్‌కు చేరింది. స్టేట్ ప్రెసిడెంట్‌గా ఈటల రాజేందర్ పేరు దాదాపుగా కన్ఫామ్ అయిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఈటలకు గుచ్చుకుంటున్నాయట. అనుకోకుండానో..లేక గద్దర్‌కు అవార్డు ఇవ్వబోమని చెప్పే ఫ్లోలోనో..నకలైట్ భావజాలం అని బండిసంజయ్ ప్రస్తావించడం ఈటలకు హెడెక్‌గా మారిందట. ఈటల రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముందు నుంచి వస్తున్న అడ్డంకి ఆయన రాజకీయ నేపథ్యమే. అదే వామపక్ష భావజాలం.రాజకీయాల్లోకి వచ్చే కంటే ముందు ఈటల, ఆయన భార్య జమున ఖఆూజలో పనిచేశారని చెప్తుంటారు. దీన్నే సాకుగా చూపి ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు దక్కకుండా ఆర్‌ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న నేతలు అడ్డుకుంటున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. ఇదే టైమ్‌లో సంజయ్ పేల్చిన బాంబ్ ఇంటా..బయట పొగ లేపుతోందట. కాంగ్రెస్ ఈటల నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ బీజేపీని, సంజయ్‌ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తుంటే..బండిసంజయ్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చే క్రమంలో..ఈటలకు బాణం ఎక్కుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది.సంజయ్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పటివరకు సంజయ్ హిందువుల ఓటు బ్యాంక్ పోలరైజేషన్‌పైనే మాట్లాడుతూ వచ్చారు. ఇప్పుడు గద్దర్ విషయంలో చేసిన వ్యాఖ్యలు నక్సల్స్‌ను వ్యతిరేకించేవారిని తమవైపునకు తిప్పుకునేలా ఉన్నాయని అంటున్నారు. చాలామంది కాంగ్రెస్ నేతల తండ్రులను నక్సల్స్ చంపారని చెబుతున్నారు.మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి లాంటి నేతలు నక్సలైట్ల కాల్పుల్లో చనిపోయిన విషయం మర్చిపోవద్దంటున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ నేతలే కాదు..చాలా మంది అమాయకులు, హిందుత్వ భావజాలం ఉన్న వ్యక్తుల చావులకు కారణమైన..నక్సల్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.సంజయ్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం ఏంటన్న దానిపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వడాన్ని ఓ వర్గం బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారన్నది ఓపెన్ సీక్రెట్. ఆ నేతలకు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు అస్త్రంగా మారాయి. వామపక్ష ఐడియాలజీ ఉన్న ఈటల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఎలా ఇస్తారని పార్టీలో ఇంటర్నల్‌గా వాయిస్ వినిపిస్తున్న బీజేపీ నేతలకు, కాంగ్రెస్ నేతల టోన్ కూడా యాడ్ అవుతుందన్న చర్చ నడుస్తోంది.అయితే తాను చేసిన వ్యాఖ్యలు ఈటలకు తాకేలా ఉన్నాయన్న చర్చ నేపథ్యంలో బండిసంజయ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గద్దర్ నక్సలైట్‌గా పనిచేశారని..ఈటలది వామపక్ష భావజాలమని.. అవి రెండు వేర్వేరు అని చెప్పుకొస్తున్నారు సంజయ్. ఈటల రాజేందర్ మావోయిస్టు కాదని..కమ్యూనిస్టు భావజాలం వేరు..మావోయిస్టుగా చేయడం వేరని క్లారిటీ ఇస్తున్నారు.ఏది ఏమైనా సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఉన్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. గద్దర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు రేవంత్ రెడ్డికి నేరుగా కౌంటర్ ఇవ్వగా ఇన్ డైరెక్ట్‌గా సొంత పార్టీలో అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఈటలకు కూడా తాకాయని అంటున్నారు. అంతేకాదు గద్దర్‌కు అవార్డు ఇవ్వబోమని చెప్పి..నక్సలైట్ల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కాంగ్రెస్ నేతల కుటుంబాల మనసు గెలుచుకున్నారని అని కూడా చర్చించుకుంటున్నారు. సంజయ్ కామెంట్స్‌పై మాత్రం గద్దర్ అభిమానులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. బండి వ్యాఖ్యలకు సపోర్ట్ చేసే వారు కూడా ఉన్నారు. అయితే గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందో..ఎన్నాళ్లో పొలిటికల్ హాట్ టాపిక్‌గా కొనసాగుతుందో చూడాలి మరి.

# కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ బుగ్గకారు కోసమేనా

నల్గొండ, జనవరి 30, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఆయనేం మాట్లాడినా ఆయన మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఉంటుంది సీన్. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి.. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ రాగం పాడుతున్నారు. పైగా సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగుండే అని ప్రజలు అంటున్నారని మెచ్చుకుంటున్నారు.

ప్రభుత్వ పథకాలకు పెట్టిన రూల్స్‌పై ఓపెన్‌గానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు ఎమ్మెల్యే అసమ్మతి రాగం వెనుక ఆంతర్యం ఏంటన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

మంత్రివర్గంలో చోటు కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఈ ఎమ్మెల్యే..ఎంతకీ క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ కాకపోవడంతో ఫ్రస్టేషన్‌లోనే అలా మాట్లాడి ఉంటారులే అని కాంగ్రెస్ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారు.

వ్యాఖ్యలు, ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ పొలిటికల్ అట్రాక్షన్‌గా నిలిచే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా అధికారిక కార్యక్రమంలో, అందులోనూ ప్రజల సమక్షంలో బహిరంగంగానే సొంత ప్రభుత్వంపై సున్నితంగా విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన నేపథ్యంలో తన నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క పథకానికి కూడా సరిగ్గా న్యాయం చేయలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామాల్లో ప్రజలు తమ ప్రభుత్వాన్ని తిడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదంటున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గ్రామ సభల్లో కూడా జనాలు అధికారులను నిలదీశారని రాజగోపాల్ రెడ్డి..గుర్తు చేయడం మరింత చర్చనీయాంశమవుతోంది.రైతు బంధును 15వేలకు పెంచి ఇస్తామని..కూడా కొంత దుమ్మి కొట్టామంటూ మరో సెటైర్ వేశారు రాజగోపాల్ రెడ్డి. దానికి కారణం మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులంటూ కవరింగ్ చేసే ప్రయత్నం చేశారు.

మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి, వాటికి పెట్టిన రూల్స్ గురించి కూడా ఎద్దేవా చేస్తూ మాట్లాడారు.రైతు కూలీలకు 12 వేలు ఇచ్చే స్కీమ్ కు రూల్స్ ఎందుకు పెట్టారో అర్థం కావట్లేదన్నారు రాజగోపాల్ రెడ్డి. చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు బంధు రాలేదని.. ప్రభుత్వాన్ని తిడుతున్నారని చెప్పారు. రుణమాఫీ చేసిన తర్వాత కూడా కేసీఆర్ పాలనే బాగుండే అని మెచ్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వ పథకాలపై సెటైర్లు వేయడం..కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని చెప్పడం పొలిటికల్ హాట్ టాపిక్ అవుతోంది. కావాలనే అలా మాట్లాడారా? లేదంటే ఫ్లోలో మాట్లాడారో కానీ.. ప్రభుత్వ పథకాల పేర్లు కూడా అధికారులను అడిగి పలకటం, వివరాలు కూడా పదే పదే అడగటం, ప్రభుత్వ పెట్టిన నిబంధనలను వ్యతిరేకించటం ఆసక్తికరంగా మారింది. మంత్రి వర్గంలో చోటు కోసం ఎదురుచూస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..కాంగ్రెస్ అధిష్టానం ఆ ఊసే ఎత్తకపోవడంతో ఫ్రస్టేషన్‌లో ఉండి అలా మాట్లాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు అవుతుందో..అయినా తనకు స్థానం దక్కుతుందో లేదోనన్న ఆందోళనలో ఉన్నారట ఆయన. అందుకే ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పరోక్షంగా మెచ్చుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.కొన్ని రోజులుగా రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో బెర్త్ కోసం ఎదురుచూస్తున్న కోమటిరెట్టి రాజగోపాల్ రెడ్డి..మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో వాస్తు మార్పులు కూడా చేపట్టారట. వాస్తు దోషం వల్లే తనకు రాజకీయంగా కలిసి రావడం లేదని భావిస్తున్న ఆయన..పండితుల సూచనలతో క్యాంపు ఆఫీస్‌లోని కొంత భాగాన్ని కూల్చేసి.. తన జాతకం, వాస్తు ప్రకారం మళ్లీ నిర్మిస్తున్నారని తెలుస్తోంది.ఇలా అన్ని విధాగులుగా ప్రయత్నిస్తున్నా.. మంత్రివర్గ విస్తరణ జరక్కపోవడం, జరిగినా తనకు అవకాశం వస్తుందో లేదోనన్న ఆందోళనలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పాలనను మెచ్చుకుంటూ, సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.

ఆ మధ్య మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఏకంగా కాబోయే ముఖ్యమంత్రి ఉత్తమ్ అంటూ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరలేపారు. అయితే మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు బెర్త్ దక్కకుండా ఉత్తమ్ అడ్డు రాకుండా ఉండాలనే వ్యూహంతోనే ఆయన అలా మాట్లాడారన్న అభిప్రాయాలు ఉన్నాయి.ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రాజగోపాల్‌రెడ్డి? మంత్రి వర్గంలో బెర్త్ హామీతోనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు ప్రచారం ఉంది. అయితే తొలి విడత మంత్రివర్గంలోనే రాజగోపాల్‌రెడ్డి అన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. అన్నదమ్ములిద్దరినీ ఒకేసారి క్యాబినెట్లోకి తీసుకుంటే విమర్శలు వస్తాయని రాజగోపాల్‌ను వెయిటింగ్‌లో పెట్టినట్లు చెబుతున్నారు.మలివిడత విస్తరణలో రాజగోపాల్‌రెడ్డి కి తప్పకుండా అవకాశమిస్తామని అప్పట్లో హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పుడేమో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండటం..పార్టీలు మారిన రాజగోపాల్ రెడ్డికి పదవి ఎలా ఇస్తారని.. ఒకే ఇంట్లో ఇద్దరికి ఎలా అవకాశం కల్పిస్తారన్న ప్రశ్నలు తలెత్తడంతోనే రాజగోపాల్‌రెడ్డి టోన్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసేలా మాట్లాడుతున్నారన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో రాజగోపాల్‌రెడ్డి రాగం ఇంకా ఎన్ని రకాలుగా వినిపించబోతుందో.

# మహాత్ముడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

## మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి




**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం జనవరి 30:** ప్రతి ఒక్కరూ మహాత్ముడి బాటలో నడవాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ వర్ధంతిని నాచారం లో ఎస్.ఎస్.ఎస్ యువసేన మరియు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజి సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ ప్రెసిడెంట్ బండారం శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి, మామిడాల రాజా రెడ్డి, హెచ్ ఆర్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నేతలు నూతలకంటి రాజు, రాకేష్, గడ్డ క్రాంతి కిషోర్, అబ్రహం, జావీద్, లీలావతి ఎస్ ఎస్ ఎస్ యువసేన సబ్యులు కిషోర్ రెడ్డి, రమాకాంత్ లోకే, మహేష్, ఆలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విశాఖ పర్యటనలో కేంద్రమంత్రులు బిజీబిజీ

విశాఖపట్నం విశాఖలో స్టీల్ ప్లాంట్ పర్యటనలో కేంద్ర మంత్రి హెచ్డీ కుమార స్వామి బిజీబిజీగా గడిపారు. ఆయనతో పాటు.. ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా.. ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో ప్లాంట్ వాస్తవ పరిస్థితులపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. స్టీల్ ఎగ్జిక్యూటివ్, ఎస్.ఎస్.టీ. అసోసియేషన్, కార్మిక సంఘాలతో కూడా సమావేశం అయ్యారు. జీతాల బకాయిలు, స్టీల్ ప్లాంట్ ఇబ్బందులు పరిష్కరించాలని కేంద్రమంత్రి కుమార స్వామిని కార్మిక సంఘాలు కోరారు.ఈ సందర్భంగా ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. ప్లాంట్ ఇబ్బందులు, సమస్యలపై తనకు అవగాహన ఉందని అన్నారు. జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలుసు.. ఇంకో మూడు నెలలపాటు జీతాలకు ఇబ్బంది ఉంటుందని తెలిపారు. కార్మికులు సహకరించాలి.. ప్లాంట్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నా మని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. భారీ ఆర్థిక ప్యాకేజ్ తర్వాత ప్లాంట్ సమర్థవంతంగా నిర్వహణ కోసం హెచ్డీ కుమార్ స్వామి పర్యటన జరిగిందన్నారు. భారీ ఆర్థిక ప్యాకేజ్ సాధించడంలో కుమార్ స్వామి కృషి చాలా కీలకమైందని తెలిపారు. ప్లాంట్ ప్రయివేటీకరణ జరగకుండా నిరంతరం ప్రయత్నం చేశాం.. సమిష్టి కృషి కారణంగా ప్రధాని మోడీ ఆర్థిక ప్యాకేజ్ ప్రకటించారని అన్నారు. 2030 నాటికి దేశీయ స్టీల్ ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు తీసుకు వెళ్లాలనేది కేంద్రం లక్ష్యమని శ్రీనివాస్ వర్మ వెల్లడించారు.అనంతరం ఉక్కు శాఖ మంత్రి హెచ్డీ కుమార్ స్వామి మాట్లా డుతూ.. ప్రధాని పెట్టిన వికసిత భారత్ విజన్ లక్ష్యం సాధన దిశగా స్టీల్ మంత్రిత్వ శాఖ పని చేస్తోందని తెలిపారు. 300 మిలియన్ టన్నుల లక్ష్యంగా చాలా సవాళ్లు ఎదురవు తున్నాయనితి, 3 మిలియన్ టన్స్ ఉత్పత్తి సామర్థ్యంతో పని చేసిన పుడు సమర్ధవంతంగా నడిచింది.. 2013లో ఖీఎఔఒ నవరత్న గుర్తింపు లభించిందని తెలిపారు. మోడీ ఫికేషన్, ఎక్స్ ప్యాన్షన్ తర్వాత ఆర్థిక నష్టాలు మొదలయ్యాయ న్నారు. విస్తరణ కోసం బ్యాంకుల నుంచి చేసిన రుణాలు భారంగా మారాయి.. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించిన తర్వాత ఉత్పత్తి మందగించిందని పేర్కొన్నారు.

## శ్రీ ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం

తిరుపతికి చెందిన బ్లిస్ హోటల్స్ గ్రూప్ ఛైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టిటిడి ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు.ఈ మేరకు చెక్ ను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందించారు, ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు

# సినిమా





## సమంత సిరీస్‌కి అరుదైన రికార్డ్



వరుణ్ ధావన్, సమంత ప్రధాన పాత్రల్లోల నటించిన 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీలో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌ను పలు భాషల్లో డబ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వెబ్ సిరీస్‌ను దాదాపు 170 దేశాల్లో ప్రేక్షకులు చూశారు. వందకు పైగా దేశాల్లో ఈ సినిమా కొన్ని వారాల పాటు ట్రెండ్ అయ్యింది. దాంతో అరుదైన రికార్డ్‌ను దక్కించుకోవడంతో పాటు అరుదైన గౌరవంను ఈ సినిమా సొంతం చేసుకుంది. సల్మాన్‌ని పెళ్లాడి పిల్లల్ని కనాలని కలలు కంటోంది సిటాడెల్ వెబ్ సిరీస్ నాన్ ఇంగ్లీష్ ఒరిజినల్ జాబితాలో గ్లోబల్ ర్యాంకింగ్‌లో టాప్ 10 లో చోటు దక్కించుకుంది. ఇంగ్లీష్ వెబ్ సిరీస్ కాకుండా ఇతర భాషల్లో రూపొందిన వెబ్ సిరీస్‌ల్లో అత్యధిక వ్యూస్ సొంతం చేసుకున్న వెబ్ సిరీస్ సరసన సమంత సిటాడెల్ చేరడం విశేషం. ఇంగ్లీష్‌లో వచ్చిన సిటాడెల్‌కి మంచి స్పందన రావడంతో ఇంగ్లీష్ ప్రేక్షకులు సైతం సమంత నటించిన హిందీ 'సిటాడెల్' వెబ్ సిరీస్‌ను చూసేందుకు ఆసక్తి చూపించారు. ఆ కథకు ఈ కథకు సంబంధం ఉందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు చాలా మంది ఈ వెబ్ సిరీస్ చూసి ఉంటారనే అభిప్రాయం ఉంది. సలార్ -2 రిలీజ్ అయ్యేది మూడేళ్ల తర్వాతేనా? మొత్తానికి హిందీ సిటాడెల్ వెబ్ సిరీస్‌కి అరుదైన ఘనత దక్కింది. ఇంగ్లీష్‌లోనే కాకుడా కొరియన్, స్పానిష్ ఇలా ఎన్నో భాషల్లో వెబ్ సిరీస్‌లు రూపొందుతూ ఉంటాయి. వాటన్నింటిని వెనక్కి నెట్టి హిందీ సిటాడెల్ టాప్‌లో నిలిచింది. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్ సిరీస్‌లో సమంత చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సమంత అనారోగ్య సమస్యల కారణంగా దాదాపు రెండేళ్లు సెట్స్‌పైనే ఉండి, ప్రమోషన్స్ కి సైతం చాలా సమయం తీసుకున్న ఈ వెబ్ సిరీస్‌ను గత ఏడాది నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. అప్పటి నుంచి పలు దేశాల్లో ట్రెండ్ అవుతూనే వచ్చింది. అందుకే నాన్ ఇంగ్లీష్ ఒరిజినల్ టాప్ 10 జాబితాలో చోటు దక్కించుకుంది.

## మరో ఛాన్స్ కొట్టేసిన హర్యానా భామ



హర్యానా భామ యుక్తి తరేజాకు తెలుగులో ఓ మంచి ఛాన్స్ దక్కింది. తను హీరోయిన్ గా నటించిన మలయాళీ సినిమా మార్కో భారీ హిట్ గా నిలిచింది. ఆ సినిమా హిట్ అవడంతో యుక్తికి ఇప్పుడు తెలుగులో మరో అవకాశం దక్కింది. ఎందుకంటే యుక్తి తరేజా ఇప్పటికే తెలుగులో ఓ సినిమా చేసింది. కానీ ఆ సినిమా హిట్ కాకపోవడంతో తర్వాత టాలీవుడ్ లో కనిపించకుండా పోయింది. నాగశౌర్య హీరోగా 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాలో యుక్తినే హీరోయిన్. రంగబలి సినిమా తర్వాత యుక్తికి తెలుగులో వరుస ఆఫర్లు వస్తాయని అందరూ అనుకున్నారు కానీ అమ్మడికి లక్ కలిసిరాకపోవడంతో టాలీవుడ్ నుంచి ఆఫర్లు రాలేదు. ఈ గ్యాప్ లో యుక్తి మలయాళంలో చేసిన మార్కో సినిమా రీసెంట్ గా రిలీజై మంచి హిట్ అందుకుంది. సమంత సిరీస్‌కి అరుదైన రికార్డ్ ఇప్పుడు మార్కో సినిమా హిట్ అవడంతో అందరి ఫోకస్ యుక్తి తరేజా వైపు మళ్లింది. ఈ నేపథ్యంలో అమ్మడిని కిరణ్ అబ్బవరం సినిమాలో హీరోయిన్ గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రాజేష్ దండా నిర్మించనున్న కె ర్యాంప్ సినిమా కోసం యుక్తిని తీసుకున్నట్లు సమాచారం. కె ర్యాంప్ కథ బాగా వచ్చిందని ఆల్రెడీ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే యుక్తికి తెలుగు నుంచి అవకాశాలు క్యూ కట్టే ఛాన్సుంది. 2019లో మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన అమ్మడు తర్వాత ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో 4వ ప్లేస్ సాధించి అందరినీ ఆకర్షించింది. తర్వాత ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో నటించగా ఆ టైమ్ లోనే యుక్తికి నాగశౌర్య సరసన నటించే అవకాశం దక్కింది. హర్యానాకు దగ్గరలోని కైతల్ ప్రాంతంలో పర్వీన్ తరేజా, రీటా తరేజా జంటకు 2000వ సంవత్సరంలో జన్మించిన యుక్తి తరేజా యాక్టింగ్ పై ఉన్న ఇంట్రెస్ట్ తో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇమ్రాన్ హష్మీ చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బమ్ లో మొదటిసారిగా కనిపించింది. ఆ సాంగ్ లో తనకు స్క్రీన్ స్పేస్ తక్కువైనప్పటికీ తర్వాత మాత్రం అమ్మడికి పలు ఆఫర్లు దక్కాయి.

## వీ కళాకారుల సంక్షేమమే మా లక్ష్యం




తెలుగు టెలివిజన్ ఆర్టిస్టు అసోషియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 31న జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఫిలించాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో జీఎస్ హరి ప్యానెల్ సభ్యులు మేనిఫెస్టో విడుదల చేశారు. తమ ప్యానెల్ గెలిస్తే.. తెలుగు టెలివిజన్ ఆర్టిస్టులకు పలు ప్రయోజనాలు అమలు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నటుడు విజయ్ యాదవ్ మాట్లాడుతూ,'టెలివిజన్ కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా వినోద్ బాల ఆధ్వర్యంలో 27 ఏళ్ల క్రితం మా తెలుగు టెలిజవిన్ ఆర్టిస్టు అసోషియేషన్‌ను ప్రారం భించాం. వందలాది మంది ఆర్టిస్టుల సమస్యలు పరిష్కరించాం. మెడిక్లెయిమ్ చేయించాం. తెలుగు ఆర్టిస్టులకు మాత్రమే అవకాశాలు ఇవ్వాలనేదే మా ప్రయత్నం. సీరియల్ షూటింగ్ టైమింగ్ విషయాలపై మేము ఒకరికొకరు సపోర్ట్ చేసుకున్నాం. కరోనా సమయంలో చిరంజీవి ట్రస్ట్, అప్పటి మంత్రి శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఆర్టిస్టులందరికి సహాయం చేశాం. పేద కళాకారులకు పెన్షన్ ఇచ్చాం. సమర్థులైన జీఎస్ హరి ప్యానెల్ సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటే, టెలివిజన్ కళాకారుల సమస్యలు తీర్చుతూ, సంక్షేమంపై దృష్టిపెడతాం' అని అన్నారు. 'విజయ్ యాదవ్, వినోద్ బాల ఆధ్వర్యంలో నా మీద నమ్మకంతో నాకు అధ్యక్ష అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. నాకు అన్నం పెట్టిన ఈ పరిశ్రమ సంక్షేమం కోసం నేను నిరంతరం ప్రయత్నిస్తాను' అని అధ్యక్ష అభ్యర్థి జీఎస్ హరి చెప్పారు.

## రాజులమ్మ జాతరకి రంగం సిద్ధం



నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. అల్లు అరవింద్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను వైజాగ్‌లోని రామాటాకీస్ రోడ్డులోని శ్రీరామ పిక్చర్ ప్యాలెస్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో నాగచైతన్య మాట్లాడుతూ,' ఏడాదిన్నర నుంచి నా లైఫ్‌లో నిజమైన తండేల్ అల్లు అరవిందే. నేను జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటా. వైజాగ్ విషయానికి వస్తే .. ఏ సినిమా రిలీజ్ అయినా వైజాగ్ టాక్ ఏంటి అనేది కనుక్కుంటా. ఇక్కడ సినిమా ఆడిందంటే ప్రపంచంలో ఎక్కడైనా ఆడాల్సిందే. ఈపాలి యాట తప్పేదేలేదు. ఫిబ్రవరి 7న థియేటర్లలో రాజులమ్మ జాతరే' అని చెప్పారు. 'మేము ఎంత కష్టపడి తీసినా మీరు ఆదరించే స్థాయిలోనే మా ఆనందం ఉంటుంది. చందూ మొండేటి ఈ కథను అత్యద్భుతంగా మలిచి, చాలా బాగా తీశారు. సాయిపల్లవి అద్భుతంగా నటించారు. హీరో నాగచైతన్య ఏ సినిమాలోనూ ఇంతవరకు నటించని స్థాయిలో ఈ సినిమాలో నటించారు. కొన్ని సీన్స్ చూస్తే మన గుండె కరిగిపోయేలా నటించారు. ఈ సినిమాతో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అనిపించుకుంటారు. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్‌ను చించిపడేశాడు. శ్రీకాకుళంలో ఒక చిన్న ఊళ్లో జరిగిన కథను సినిమాగా తీశాం. ఉత్తరాంధ్ర వాళ్లంతా ఈ సినిమా చూసి ఆనందిస్తారనే నమ్మకం ఉంది' అని అల్లు అరవింద్ చెప్పారు.

## కొత్త ప్రాజెక్టులో వరలక్ష్మీ శరత్‌కుమార్



తమిళ కథానాయిక వరలక్ష్మీశరత్‌కుమార్ మరో కొత్త ప్రాజెక్టులో నటించబోతున్నారు. ఆమె తండ్రి శరత్‌కుమార్ తమిళ ఇండిస్ట్రీలో కథానాయకుడు. తండ్రి వారసత్వాన్ని అందుకున్న ఆమె తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో పలు సినిమాలు చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. కెరీర్ ప్రారంభంలో కథానాయిక పాత్రలు పోషించారు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో విభిన్న పాత్రలను పోషిస్తున్నారు. గతేడాది సంక్రాంతికి విడుదలైన 'హనుమాన్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపే వచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసుగా ఆమె అవకాశాలు వస్తున్నాయి. కొత్తగా ఆదిపర్వం మూవీ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో మరో ప్రాజెక్టులో ఆమె నటించనున్నారు. సైకాలజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

## కీలక సన్నివేశాల చిత్రీకరణలో..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తెలిసిందే. ఈ సినిమా తర్వాత చరణ్.. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'ఆర్‌సి 16' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా కీలక మూడో షెడ్యూల్‌ని కూడా ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో హీరోహీరోయిన్లు రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటుగా కన్నడ స్టార్ నటుడు శివ రాజ్ కుమార్ కూడా పాల్గొంటున్నారు. కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు. ఇక సినిమాను వేగంగా ముగించాలని బుచ్చిబాబు షూటింగ్ చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కి దాదాపు ఏడాది సమయం తీసుకున్న బుచ్చిబాబు సినిమా షూటింగ్‌ను ఏడాది లోపే ముగించే విధంగా శరవేగంగా దూసుకు పోతున్నారు. ఆగస్టు వరకు సినిమా షూటింగ్ పూర్తి చేసి దసరా లేదా దీపావళి కానుకగా సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారు. స్పోర్ట్ డ్రామాగా పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రూపొందుతోంది. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రిమూవీ మేకర్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

## పాన్ కార్డులో మార్పులు చేయాలి:



పాన్ కార్డులో మార్పులు చేయాలని కేంద్రానికి నటుడు విజయ్ సేతుపతి విజ్ఞప్తి చేశారు. పాన్ కార్డు సమాచారాన్ని తమిళంలోనూ అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో పాన్ కార్డులో మార్పులపై మాట్లాడారు. పాన్ కార్డుకు సంబంధించిన సమాచారం, అప్‌డేట్‌లను తమిళంలో అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో ఉంటే సమస్యలను మరింత తేలిగ్గా పరిష్కరించుకోవచ్చని విజయ్ సేతుపతి తెలిపాడు. పాన్‌కార్డు సంబంధించిన సమాచారం బహుళ బాషల్లో ఉండాలని ఆయన విన్నవించారు. ప్రస్తుతం పాన్ కార్డు వివరాలు హిందీ, ఇంగ్లీష్ బాషల్లో మాత్రమే ఉన్నాయని వివరించారు. ఈ రెండు భాషలు రానివారు పాన్ కార్డు అప్‌డేట్‌ల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాన్ కార్డు వైబ్‌బైట్‌లో తమిళంలో సమాచారం ఉంటే తమిళులకు అర్థమవుతుందన్నారు. విజయ్ సేతుపతి నటించిన విడుదల 2 సినిమా విడుదల కానుంది. వెట్రిమారన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటిస్తున్నారు. విడుదల పార్ట్ 1కి కొనసాగింపుగా తీస్తున్నారు.



# క్రీడలు



## తిలక్ వర్మకు 2వ ర్యాంక్



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 తెలుగు కుర్రాడు, హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ సత్తా చాటాడు. బ్యాటర్ల విభాగంంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ 832 రేటింంగ్ పాయింట్ల 2వ స్థానంలో నిలువగా.. హెడ్(ఆస్ట్రేలియా) 855రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సూర్యకుమార్ యాదవ్(763పాయింట్లు) 4వ స్థానంలో ఉండగా.. జైస్వాల్ 685పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నాడు. ఈ క్రమంలో టి20 టాప్-10 బ్యాటర్ల జాబితాలో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. ఇక ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టి20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అంతర్జాతీయ టి20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టి20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో మూడో టి20లో భారత్ ఓటమిపాలైనప్పటికీ వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒక స్థానం మెరుగుపరుచుకొని తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

## ఇలా కూడా రనౌట్ అవుతారా?



క్రికెట్ బ్యాట్స్‌మెన్లు విచిత్రంగా ఔట్ అవుతుంటారు. క్యాచ్, బౌల్డ్, రనౌట్ రూపంలో విచిత్రంగా ఔట్ అవుతూ ఆశ్చర్యపరుస్తారు. రనౌట్ లో బ్యాట్స్‌మెన్ల తప్పిదం, ఫీల్డర్ అద్భుత ప్రదర్శన అనేది కనిపిస్తుంది. ఇద్దరు ప్రమేయం లేకుండా రనౌట్ కావడమనేది అరుదుగా కనిపిస్తుంది. అండర్ 19 విభాగంలో దక్షిణాఫ్రికా-ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ బ్యాట్స్‌మెన్ ఔటైన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ చేస్తుండగా ఆర్యన్ క్రీజులో ఉన్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ జాన్ రోల్స్ బంతి వేయగా ఆర్యన్ లెగ్ సైడ్ కొట్టాడు. ఫీల్డర్ జోరిచ్ వాన్ మోకాలికి బంతి తగిలి వచ్చి వికెట్లకు తగిలింది. అప్పటికే బ్యాట్స్‌మెన్ క్రీజు బయట ఉన్నాడు. ఫీల్డర్లు అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ప్రకటించాడు. దీంతో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ షాక్ గురై మైదానం వీడాడు. తొలుత ఆ బంతి హెల్మెట్‌కు తాకిందని భావించారు. కానీ రిప్లేలో మోకాలుకు తాకినట్లు తేలింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పాపం ఇలా కూడా ఔట్ అవుతారా? అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. క్రికెట్ ప్రపంచంలో దురదృష్టమైన బ్యాటర్ ఇతడేనని కామెంట్లు చేస్తున్నారు. డెడ్ బాల్‌గా ప్రకటించాలని కొందరు నెటిజన్లు కోరుతున్నారు. ఆ బ్యాట్స్‌మెన్ దురదృష్టానికి మారుపేరుగా ఉన్నాడని కొందరు ఎగతాళి కామెంట్లు చేస్తున్నారు.

## అర్జున్ టెండూల్కర్ పై విమర్శలు..



క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అభిమానుల అందరీ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గత కొన్ని సీజన్ నుంచి ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగుతున్న సచిన్ టెండూల్కర్ కొడుకు అర్జున్ టెండూల్కర్ కి తుది జట్టు లో మాత్రం చాన్స్ దక్కలేదు. ఇక ఎప్పుడెప్పుడు అతనికి ఛాన్స్ వస్తుందా అని అభిమానులందరూ వేయికళ్లతో ఎదురు చూశారు. ఎట్టకేలకు ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ద్వారా అతనికి ఐపిఎల్ లో ఆడే ఛాన్స్ దక్కింది అన్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే అతను బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. బ్యాటింగ్లో కూడా పరవాలేదు అనిపిస్తున్నాడు అర్జున్ టెండూల్కర్. ముఖ్యంగా పవర్ ప్లే లో పరుగులు కట్టడి చేయాల్సిన సమయంలో అతని బౌలింగ్ చేసే విధానం అయితే అద్భుతంగా ఉంది అని చెప్పాలి. కానీ డెత్ ఓవర్లలో మాత్రం ఒత్తిడికి గురవుతూ ఎక్కువగా పరుగులు సమర్పించుకుంటూ ఉన్నాడు. ఇక ఇటీవల ఇలా ఏకంగా ఒకే ఓవర్లో 31 పరుగులు సమర్పించుకున్న అర్జున్ టెండూల్కర్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు అన్న విషయం తెలిసిందే. ఇలా ఆడితే కష్టమేనని.. ముంబై ఇండియన్స్ పెట్టుకున్న నమ్మకాన్ని అర్జున్ వమ్ము చేస్తున్నాడు అంటూ ఎంతో మంది విమర్శలు చేస్తున్నారు. అయితే సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ప్రదర్శన పై వస్తున్న విమర్శల గురించి ఆస్ట్రేలియా మాజీ బౌలర్ బ్రెట్ లీ స్పందిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. అర్జున్ టెండూల్కర్ వయస్సు ప్రస్తుతం కేవలం 23 ఏళ్లు మాత్రమే అందుకే విమర్శలను పట్టించుకోవద్దు అంటూ సూచించాడు. అర్జున్ టెండూల్కర్ ని విమర్శలు చేసేవారు. కేవలం కీబోర్డు యోధులు మాత్రమే అంటూ దుయ్యబడ్డాడు. కాగా ఇటీవలే పంజాబ్ కిమ్స్ తో జరిగిన మ్యాచ్లో ఒకే ఓవర్లో 31 పరుగులు సమర్పించుకున్న అర్జున్ టెండూల్కర్ ఇక డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయడానికి పనికిరాడు అంటూ విమర్శలు వచ్చాయి అని చెప్పాలి.

## వరుణ్ చక్రవర్తికి ఐదో ర్యాంక్



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) ప్రకటించిన టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత యువ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐదో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో వరుణ్ అద్భుత బౌలింగ్‌తో అలరిస్తున్నాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టి20లో ఏకంగా ఐదు వికెట్లను పడగొట్టాడు. దీంతో తాజా ర్యాంకింగ్స్‌లో అనూహ్యంగా 25 స్థానాలు ఎగబాకి ఐదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. వరుణ్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. ఇంగ్లండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న టి20 సిరీస్‌లో వరుణ్ మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా కీలక సమయంలో వికెట్లను కూడా పడగొడుతూ జట్టుకు అండగా నిలుస్తున్నాడు. దీంతో అతను టాప్5లో చోటు సంపాదించుకున్నాడు. ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒక స్థానం మెరుగుపరుచుకుని తిరిగి టాప్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. ఇంగ్లండ్‌కే చెందిన ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ 13 స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో ఆర్చర్ మెరుగైన బౌలింగ్‌ను కనబరుస్తున్నాడు. భారత స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ తొమ్మిదో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. స్పిన్నర్ రవి బిష్ణోయ్ తాజా ర్యాంకింగ్స్ ఐదు స్థానాలు దిగజారి పదో ర్యాంక్‌తో సరిపెట్టుకున్నాడు. అక్షర్ పటేలు ఐదు స్థానాలు మెరుగుపరుచుఉని 11వ ర్యాంక్‌లో నిలిచాడు. కాగా, అకీల్ హొసేన్ (విండీస్) రెండో, వానిందు హసరంగ (శ్రీలంక) మూడో, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) నాలుగో ర్యాంక్‌ను దక్కించుకున్నారు.ఇక బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు ట్రావిస్ హెడ్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. హెడ్ 855 రేటింగ్ పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకన్నాడు. భారత యువ సంచలనం, హైదరాబాదీ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక ర్యాంక్ మెరుగుపరుచుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో తిలక్ వర్మ అత్యతం నిలకడైన బ్యాటింగ్‌ను కనబరుస్తున్న సంగతి తెలిసిందే.

## స్విమ్మింగ్‌లో కర్ణాటకకు ఐదు స్వర్ణాలు



38వ జాతీయ క్రీడల్లో తొలిరోజు ఒక జాతీయ రికార్డు బ్రేక్ కాగా.. కర్ణాటకకు చెందిన ధీనిధి దేశింగు మూడు స్వర్ణ పతకాలతో సత్తా చాటింది. ఇక 10మీ. ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు రమిత జిందాల్-తిలోత్తమ సేన్ జంట ఫైనల్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన 200మీ. ఫ్రీస్టైల్ స్విమ్మింగ్‌లో ధీనిధి(కర్ణాటక) ఒక 2నిమిషాల 03:24సెకన్లలో గమ్యానికి జాతీయ రికార్డును బ్రేక్ చేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 100మీ. బటర్‌ఫ్లై విభాగంలోనూ ధీనిధి ఒక నిమిషం 3:62 సెకన్లలో గమ్యానికి చేరి మరో బంగారు పతకాన్ని ఖాయం చేసింది. అలాగే 4ఐ100మీ. ఫ్రిస్టైల్ రిలే విభాగంలో ధీనిధి మరో పతకాన్ని ఖాయం చేసింది. 200మీ. ఫ్రిస్టైల్‌లో భవ్య(ఢిల్లీ) 2నిమిషాల 8:68సెకన్లు, అదితి(మహారాష్ట్ర) 2నిమిషాల 09:74 రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు. ఇక 100మీ. బటర్ ఫ్లై విభాగంలో నిషా శెట్టి(కర్ణాటక) ఒక నిమిషం 4:81సెకన్లు, శ్రీసి ఉపాధ్యాయ(ఒడిషా) ఒక నిమిషం 5:20సెకన్ల రజత, కాంస్యాలను సాధించారు. ఇక పురుషుల 200మీ. ఫ్రిస్టైల్ విభాగంలో శ్రీహరి నటరాజన్(కర్ణాటక) ఒక నిమిషం 50:57సెకన్లలో గమ్యానికి చేరి తన రాష్ట్రానికి మరో పసిడి అందించాడు. అలాగే పురుషుల 4ఐ100మీ. ఫ్రిస్టైల్ రిలే విభాగంలోనూ కర్ణాటక జట్టు మరో బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. దీంతో తొలిరోజు కర్ణాటక ఏకంగా ఐదు స్వర్ణ పతకాలతో సత్తా చాటి పతకాల పట్టికలో అగ్రస్థానంంలో నిలిచింది.

## కోహ్లీని చూసేందుకు భారీగా వచ్చిన ఫ్యాన్స్..

## స్టేడియం వద్ద తొక్కిసలాట



దాదాపు 13 ఏళ్ల తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దేశవాళి క్రికెట్ ఆడుతున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరుపున కోహ్లీ మైదానంలోకి అడుగుపెట్టారు. దీంతో కోహ్లీని చూసేందుకు స్టేడియానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. దీంతో వారిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోవడంతో స్టేడియం వద్ద స్వల్పంగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంతో రైల్వేస్ జట్టుతో ఢిల్లీ తలపడుతోంది. ఈ మ్యాచ్ లో ఆడబోతున్నట్లు ప్రకటించడంతో స్టేడియానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. దాదాపు 10 మందికి పైగా ఫ్యాన్ వచ్చారు. అయితే, ఫ్యాన్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ముందే గ్రహించిన ఢిల్లీ క్రికెట్ సంఘం అందుకు తగిన ఏర్పాటు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్టేడియంలోకి ఫ్యాన్స్ తోసుకుంటూ వెళ్లే క్రమంలో కొందరు కిందపడిపోయి తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఓ భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు తెలుస్తోంది. ముందుగానే భారీగా మోహరించిన పోలీసులు వెంటనే రంగంలోకి దిగిన పరిస్థితిని చక్కదిద్దడంతో ప్రమాదం తప్పినట్లైంది. కాగా, మ్యాచ్ విషయానికి టాస్ గెలిచిన ఢిల్లీ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో కోహ్లీ స్టేడియంలో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ఓ అభిమాని హల్ చల్ చేశాడు. ఒక్కసారిగా మైదానంలోకి దూసుకెళ్లిన అతను కోహ్లీ కాళ్లపై పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన సబ్బంది అతడిని బయటకు పంపించేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమం..

## కక్కిరేణి గ్రామ పాశుద్ధ కార్మికులకు చిరు సత్కారం...




**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి:**రామన్నపేట మండలంలో కక్కిరేణి గ్రామంలో ఈ రోజు , బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతిపిత , శాంతి, అహింస, మానవసేవను ఆయుధాలుగా తీసుకుని స్వాతంత్ర్య సమరంలో విజయం సాధించిన త్యాగమూర్తి మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పాటుపడిన నాయకుడు మహాత్మ గాంధీ అని, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, జాతిపితగా భారతీయులందరిచే ఆదరింపబడే స్వాతంత్రసమరయోధుడు. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన మహాత్మాగాంధీ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు...

అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహ , కిషన్ , రమేష్ , కవిత , బిక్షం, యశోదలకి బేస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛభారత్ లో భాగంగా చిరు సత్కారం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ , ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు దాచేపల్లి ఈశ్వరయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ జి , గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత , గ్రామ పెద్దలు కన్నెబోయిన జగన్ సోమేశ్వర్ రావు , చిల్ల శ్రీను , దాచేపల్లి మల్లయ్య , దేవేందర్ , బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, అంగన్వాడీ టీచర్స్ ఉమా , యశోద , సుధా , భాషకర్ల నరేందర్ రెడ్డి , అంకిరెడ్డి యాదయ్య , శివశంకర్ , తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పటానికి నిరసనతో వినతి పత్రం సమర్పణ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 30** జనవరి 2025మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి మణికొండ పరిధి లోని పుప్పాలగూడ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించిన పిదప భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గాంధీ చిత్ర పటానికి ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై స్థానిక నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినతి పత్రం సమర్పించడ మైనదని అందులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తి చేసుకున్నను ఇచ్చిన 420 హామీలనేమో నెరవేర్చకుండా అటకెక్కించి, తూ తూ మంత్రంగా మొదలెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులేమో ఏం.ఎల్.సి ఎన్నికల పేరుతో తుస్సు బుస్సు అని పేలి పోతవనీ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూన్నారని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేసినారు, తదుపరి మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్ మరియు స్థానిక నాయకుల ఆద్వర్యంలో మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం తలపెట్టి ముందుకు సాగగా స్థానిక సమస్యలపై ప్రజలు స్పందించి పుప్పలగుడా బొడ్రాయి వద్ద మొదలుకొని ఊరగుట్ట నాగులమ్మ గుడి వరకూ ఇటీవలి డ్రైనేజీ కొరకు త్రవ్వకాలు జరిపించి రహదారి మరమ్మత్తులు గావించకుండా వదిలి వేయడం, అక్కడినుండి నల్లపోచమ్మ మందిరానికి వెళ్లే రహదారి గుంతల మయంగా ఉన్నదని, మందిరం ప్రక్కన ఉన్న చిన్న పాటి రహదారిలో ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన కరంట్ స్తంభం వేయడంతో పిల్లలకు పెద్దలకు అపాయం జరగ వచ్చని పలు సమస్యలను దృష్టికి తీసుకొచ్చారు, ఎల్.ఐ.సి కాలనీ వద్ద ఇటీవల నామ మాత్రంగా రోడ్డు మరమ్మత్తులు గావించడం అట్టి రోడ్డు దుస్థితి చూపెట్టి భాదతో తమ వ్యధను ఏకరువు పెట్టినారు, ఈ సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది లేనియెడల ప్రజల సహకారంతో ఉద్యమం లేవనెత్తగలమని తెలియ పరుస్తూ, ఇట్టి కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, రూపా రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, గుట్టమీది రాఘవేందర్, సంగం శ్రీకాంత్, ప్రకాష్, బండమీది మల్లేష్, మల్యాద్రి నాయుడు, శ్రీబాబు, ఉపేంద్రనాథ్ రెడ్డి, శ్రీశైలం, యాలాల కిరణ్, సుమన్, దిలీప్, ప్రవీణ్, ఆరిఫ్ మహమ్మద్, శ్రీధర్, కృష్ణ రాజీ, సుమ నళిని, మధు చందన, తరుణ్, మహేష్, రవి సాగర్, మహేందర్, రాజు, రమేష్, షేక్ ఆరిఫ్ తది తరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళి

### మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.

### మౌనం పాటించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**రాజన్న సిరిసిల్లజిల్లా, జనవరి -30, (ప్రజాబలం ప్రతినిధి)** జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం స్వాతంత్ర్య సమర యోధులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల ఉన్నతాధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం వారు పోరాడిన తీరు, సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# ఏ ఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి





## పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు ఉత్సాహం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 30 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమీషనరేట్ అర్మ్డ్ విభాగం లో పనిచేస్తున్న ఎ ఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన కారుకూరి శ్రీనివాస్,మోటపలుకుల వేణుగోపాల్ వారి గ్రామం కొర్విచెల్మ మండల దండేపల్లి జిల్లా మంచిర్యాల చెందిన వారు.సందర్బంగా అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నం ను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# హైకోర్టు తీర్పుతోనే మున్సిపాలిటీకి ఎన్నికలు

## చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30** :మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరగాలంటే హైకోర్టు తీర్పుతోనే సాధ్యమవుతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని దీపక్ నగర్ లోని అడ్వకేట్ కస్తూరి శ్రీనాథ్ ఇంటి వద్ద మందమర్రి స్థానిక సంస్థల ఎన్నికల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం తరువాత మందమర్రికి సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్ ఏరియా మ్యాప్ ను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిబంధన మేరకు జేఏసీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పూర్తి వివరాలతో హైకోర్ట్ లో జేఏసీ పిటీషన్ కు కౌంటర్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. హైకోర్టు తీర్పు వెల్లడించిన తర్వాత మందమర్రి మున్సిపాలిటీలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు గుడికందుల రమేష్, కార్యదర్శి మేసినేని అరుణ్ కుమార్, న్యాయవాది శ్రీనాథ్ చారి, ఉపాధ్యక్షుడు మాయా శ్రీనివాస్, సభ్యులు రామంచ తిరుపతి, బీమ్ సేన్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ పోలీస్ బెటాలియన్ సందర్శించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐజిపి రమేష్ ఐ.పి.ఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి-30 (ప్రజాబలం ప్రతినిధి)**గురువారం రోజున జిల్లా పరిధిలోని సార్ధపూర్ నందు గల 17%ష్ట్ర% బెటాలియన్ లో నిర్మాణంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ ,బెల్ ఆఫ్ ఆర్మ్స్,కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి పరిశీలించిన అనంతరం బెటాలియన్ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యి నిర్మాణములో వున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అడిషనల్ ఐజిపి రమేష్ ఐపీఎస్ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఇన్చార్జి అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, అసిస్టెంట్ కమాండెంట్ లు సాంబ శివరావు,అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## బయట సమోసాలు తిని ఐదుగురు విద్యార్థినీలకు అస్వస్థత...డీటీడీవో శంకర్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో ఐదుగురు విద్యార్థినీలకు అస్వస్థతకు గురయ్యారు. విరామ సమయంలో స్కూల్ బయట కొనుగోలు చేసిన సమోసాలు తిన్న విద్యార్థినీలే అస్వస్థతకు గురైనట్లు డీటిడీవో శంకర్ తెలిపారు. బాలికలు తెలిపిన వివరాల ప్రకారం హాస్టల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కనిష్క, పూజిత, మహేశ్వరి, అక్షిత దుర్గ,అనే విద్యార్థినీలు స్కూల్ విరామ సమయంలో స్కూల్ బయట సమోసాలు కొనుగోలు చేసి తిన్నారు. రెండు గంటల తర్వాత సమోసాలు తిన్న ఐదుగురు వాంతులు చేసుకున్నారు, దీనితో స్కూల్ పక్కనే ఉన్న పిహెచ్సి లో ట్రీట్మెంట్ అందించి తిరిగి స్కూల్కి పంపించారు. మరల ఆరోగ్య పరిస్థితి బాగాలేక పోవడంతో సిబ్బంది మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో వేణుమాధవ్ , డిప్యూటీ డీఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డీటీడీవో శంకర్ ఆసుపత్రికి చేరుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీల పరిస్థితి మెరుగుపడినట్లు ఆరోగ్య పరిస్థితిని నిలకడగా ఉండడంతో తిరిగి హాస్టల్కు తరలించామని శంకర్ ఒక ప్రకటనలో తేలిపారు.

## చదువుతోనే బంగార భవిష్యత్తు

మేడ్చల్ చదువుతోపాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బోధించారు.. మేడ్చల్ :- ఘట్కేసర్ మండలంలోని ప్రతాప సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి వెలిగించారు..మంత్రి మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని, అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో చిత్తశుద్ధి కృతనిశ్చయంతో చిన్నారులు ముందుండాలని కోరారు..

తరువాత మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ..

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని సౌకర్యాలు అందించడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని విద్యార్థులు రేపటి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది కోవాలని కోరారు..స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డీఈవో అందరికీ స్వాగతం పలికారు..విద్యార్థులు చేసిన నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి..

# స్పర్శ కుష్ఠ రోగ అవగాహన కార్యక్రమం - 2025




**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం జనవరి 30:** మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథస్వామి ఆధ్వర్యంలో, డా. శ్రీదేవి, జిల్లా ప్రోగ్రాం అధికారి (ఎయిడ్స్ %ఆ% కుష్టు,ఎన్ వి బి డి సి పి) సమక్షంలో స్పర్శ కుష్ఠ రోగ అవగాహన కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప్పల్ లో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమం "ఇకపై, కుష్ఠ రోగ బాధితులెవరు వెనుకబడరాదు - అవగాహన పెంచుదాం, అపోహలను తొలగించుదాం" అనే థీమ్‌తో జనవరి 30, 2025 నుండి ఫిబ్రవరి 13, 2025 వరకు రెండు వారాలపాటు కొనసాగనుందిఅని తెలిపారు.



కార్యక్రమ ప్రారంభంలో మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి , రెండు నిమిషాల మౌనం పాటించారు. సభను ఉద్దేశించి డా. టి. రఘునాథస్వామి మాట్లాడుతూ, ఈ రెండు వారాల ప్రచారం ద్వారా ప్రజలకు కుష్ఠ రోగం గురించి అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపుతో చికిత్స అందించడం ద్వారా ప్రతికూల పరిణామాలను నివారించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుష్ఠ రోగానికి సంబంధించి ఉన్న అపోహలను తొలగించేందుకు సమాజంలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

అలాగే, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటా ప్రచారంలో చురుకుగా పాల్గొని ప్రజలకు కుష్ఠ రోగ లక్షణాల గురించి వివరించాలని సూచించారు. ఇందులో భాగంగా తెల్ల మచ్చల గుర్తింపుపై ప్రత్యేక నిఘా పెట్టే కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు.

అన్ని మండల స్థాయిల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లాను కుష్ఠ రోగ విముక్త జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆయన కోరారు. కుష్ఠ రోగాన్ని తొందరగా గుర్తించడం, చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. గ్రేడ్-2 దివ్యాంగత కలగకుండా ముందుగానే కేసులను గుర్తించి తగిన చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం కుష్ఠ రోగ నిర్మూలన కోసం అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కార్యక్రమం చివరలో డా. టి. రఘునాథస్వామి , నియమితంగా చికిత్స తీసుకుంటున్న ఒక రోగిని సన్మానించి, కుష్ఠ రోగంపై అపోహలను తొలగించే ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ లు, హెల్త్ సూపర్వైజర్ లు ఏఎన్ఎంలు , ఆశాలు , తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాధాన్యతనిస్తుంది

## మందమర్రి ఏరియా జిఎం జి. దేవేందర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30** :సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి ఉత్పాదకతో పాటు కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. గురువారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 3 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, మరియు ఏఐటి యుసి నాయకులతో నిర్మాణత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో కాసిపేట-2 ఇంక్లైన్ లో ఫ్యాన్ ఆపరేటర్ మరియు మేగజైన్ రూం నిర్మాణం, మ్యాగజైన్ రూమ్ కి కంప్యూటర్, కాసిపేట-1 ఇంక్లైన్ కి సంబంధించి స్కావెంజర్ పోస్టింగ్, కాసిపేట-1%ఆ%2 కి సంబంధించి ఓపెన్ రెస్ట్ హాల్ నిర్మించాలని నిర్ణయించారు. కె.కె.ఒ.సి కి సంబంధించి ఫర్నిచర్ మరియు లాకర్ సౌకర్యం కల్పించాలని, సోమగూడెంలోని భరత్ కాలనీలో కొత్త డ్రైనేజీ పైప్ లైన్ మరియు వాటర్ పైప్ లైన్, సరిపడా స్ట్రీట్ లైట్లను కల్పించాలని కోరారు. రామకృష్ణాపూర్ స్టేషన్ రోడ్ లో గల కమ్యూనిటీ హాల్ లో కుకింగ్ మరియు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియ సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ (ఇ అండ్ ఎం), కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కే.కే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీ.జీ.ఎం. ఐ.ఇ.డి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సురేష్ (డి.వై.జి.ఎం, ఇ%ఆ%ఎం), డి.వై పి.ఎం మైత్రేయ బందు, కృష్ణారెడ్డి (ఎస్.ఇ, ఇ%ఆ%ఎం), సివిల్ ఎస్.ఈ రాము, ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, సుదర్శన్ (స్ట్రక్చర్ కమిటీ మెంబర్), సి.వి.రమణ (స్ట్రక్చర్ కమిటీ మెంబర్) పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ నేతలు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30** :బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మందమర్రి పట్టణంలోనీ పాత బస్టాండ్ ఏరియాలోని శివాలయం గుడి దగ్గర ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు 420 హామీలు ఇచ్చి 420 రోజులు దాటిన హామీలు నెరవేర్చడంలో విఫలమైనారని వినతి పత్రం సమర్పించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబిజికేఎస్ యూనియన్, ఏరియా, సెంట్రల్ ,నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా, నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



# మందమర్రిలో స్కూల్ లెవెల్ క్రికెట్ పోటీలు ప్రారంభం






**ప్రజా బలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30 :** మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తహసిల్దార్ సతీష్ కుమార్ లు క్రికెటర్ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. నజీర్ సౌండ్ సిస్టం ఆర్గనైజింగ్ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వారి స్పాన్సర్స్ తో స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. %జువ% కార్యక్రమంలో సింగరేణి ఏరియా జి.ఎం జి. దేవేందర్, తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్, డి.ఈ.ఓ శ్రీనివాస్, మందమరి మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై ఎస్. రాజశేఖర్, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పెరిక శ్రీకాంత్, సమీర్, చంటి, గుల్షన్, ప్రసాద్, అభికాలే, సమీర్, నంది తదితరులు పాల్గొన్నారు.

# ద్రవ్య పదార్థాలు నిర్వహణపై అవగాహన




**గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి :-** మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం నాడు ఐటిసి సునేహ్రాకల్ వాష్-ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి గారు, ఎంపీఓ సతీష్ గారు అదేవిధంగా గ్రామపంచాయతీ సెక్రటరీలు,ఎంపీడబ్ల్యు వర్కర్లు మొదలగున వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపీడీవో శేషాద్రి గారు మాట్లాడుతు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంలో ఆచరణాత్మక ప్రయోజనాలను వివరించడం జరిగింది.అదేవిధంగా పంచాయతీ కార్మికులు మరియు పారిశుధ్య కార్మికులు ఈ పద్ధతుల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించడంలో కీలకమైన పాత్ర పోషించాలని వారికి ఎంపీడీవో గారు సూచించడం జరిగింది అక్రమ మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం, కాల్చడం ద్వారా పర్యావరణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని అలాగే దీని ద్వారా గాలి, నీరు, నేల కలుషితం అవుతుందని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీఓ సతీష్ గారు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై మాట్లాడడం జరిగింది అంతేకాకుండా ఐటీసీ వాష్ స్వచ్ఛంద సంస్థ యొక్క ప్రతినిధులు అయిన ఏపీవో బి.జనార్దన్ గారు, కమ్యూనిటీ మొబిలైజర్ ఆర్.మల్లేష్ గారు, మరియు హైజిన్ ఎడ్యుకేటర్ ఎం.మహేష్ గారు ఈ యొక్క సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క సమావేశం లో కమ్యూనిటీ మొబిలైజర్ మల్లేశం గారు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై సమావేశానికి విచ్చేసిన గ్రామపంచాయతీ సెక్రటరీలకు మరియు ఎంపీడబ్ల్యు వర్కర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది.



# గాంధారి ఖిల్లా జాతరకు మంత్రి సీతక్క కు ఆహ్వానం

## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కు ఆహ్వానం



**ప్రజాబలం చెన్నూర్ నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 30:** మందమర్రి మండలంలోని గాంధారి ఖిలాలో పేబ్రవరి 14 నుండి 16వరకు మూడు రోజుల పాటు జరిగే గాంధారి ఖిలా మైసమ్మ జాతరకు రావాలని కోరుతూ మంత్రి సీతక్కకు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేకానందకు ఆహ్వాన పత్రికలను ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం నాయకులు అందించారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ జాతర సందర్బంగా ఆదివాసుల నాయక్ పోడ్, గోండులు, కొయ్యలు, మన్నె జాతుల వారు కొలిచే అర్యాధవ్యమైన గాంధారీ ఖిలా మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుతామని మంత్రి వర్యులు సీతక్క కు వివరించి పిబ్రవరి 14, 15,16 తేదీలలో జరుగబోయే గాంధారి ఖిల్లా మహా జాతరకి ఆహ్వానించినట్లు ఆదివాసి నాయక్ పోడ్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ తెలిపారు.



# ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయండి

## గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్ అధ్యక్షులు దాసరి వీరబాబు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 30 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రగతిశీల మాల సమాఖ్య విద్యార్థి తెలంగాణ అధ్యక్షులు దాసరి వీరబాబు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మాల జాతి అభ్యున్నతి కోసం , అస్తిత్వ , ఆత్మ గౌరవం కోసం చేసి ప్రయత్నంలో భాగంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఖమ్మం నగరంలోనే బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . ఎన్నో రాజకీయ పార్టీలకు , కుల సంఘాలకు , విద్యార్థి విభాగాల యువజన విభాగాలు ఉన్నాయి , కానీ మాల జాతి ఔన్నత్యాన్ని గుర్తించడానికి , గౌరవించడానికి ఈ మన విద్యార్థి సంఘం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు . కావున స్కూల్ ఇంటర్ డిగ్రీ పీజీ మెడికల్ ఇంజనీరింగ్ యూనివర్సిటీస్ తదితర విద్యార్థి స్థాయిలో ఉన్న వారందరూ మరియు జాతి సోదరులు పెద్దలు రాజకీయ నాయకులు మేధావులు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు , మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్రావు ఐఏఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తి , ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్ , విద్యుత్ శాఖ ఛీఫ్ ఇంజనీర్ పిల్లి బాలరాజు బహుజన ప్రజా గాయకులు రెంజర్ల రాజేష్ సమత సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి డిగాంబర్ కాంబ్లీ , మహాసేన అధ్యక్షులు మహాసేన రాజేష్ , ఏఎంఎస్ఏ మందాల భాస్కర్ , మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్ , అధ్యక్షులు దాసరి వీరబాబు , ఉపాధ్యక్షులు గండమాల ప్రభాకర్ జాయింట్ డైరెక్టర్ పాలకుర్తి భాస్కర్ రావు జాయింట్ సెక్రెటరీ పనితి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 30 :** రహదారి ప్రమాదాలు, తలసేమియా,గర్భిణులు, అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని టి కన్వెన్షన్ హాల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం కంటి పరీక్షల శిబిరానికి డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డిలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని,ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు.40 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కార్లు,ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ను తప్పనిసరిగా అనుసరించాలని,నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని,వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్,డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని,వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహన తనిఖీలలో డ్రంక్ %డ% డ్రైవ్లో దొరికినట్లయితే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.18 సం౹౹లు నిండని వారికి, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ,నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ. రంజిత్,ఎ.ఎం.వి.ఐ. ఖాసీం, సూర్యతేజ,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు చందూరి మహేందర్,సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సచివాలయంలో భద్రతా లోపం

## సచివాలయంలో ఫేక్ ఐడీతో దొరికిన వ్యక్తి

హైదరాబాద్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్గా చెప్పుకుంటూ బిల్డప్ ఇస్తున్న వ్యక్తి దొరికిపోయాడు. నకిలీ ఉద్యోగి కదలికలు అనుమానంగా ఉండడంతో సెక్రటేరియట్ సీఎస్ఓ దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ సిబ్బంది నిఘా పెట్టారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న ఖమ్మంకు చెందిన భాస్కర్ రావుగా గుర్తించారు. భాస్కర్ రావుకు సహకరించిన డ్రైవర్ రవిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసారు.

# స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 30 :** దేశ స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం,అహింసా మార్గంలో అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని,జాతిపితగా గౌరవించుకుంటున్నామని అన్నారు.మహనీయులు చూపిన మార్గాలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,సంబంధిత అధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 30 :** 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.సి.కళాశాల,బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రేరణ – అవగాహన తరగతులకు జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఇన్చార్జ్ ఎస్.సి.డి.డి.రవీందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రేరణ – అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షలకు 50 రోజుల సమయం మాత్రమే ఉన్నందన,సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడం జరిగిందని,రివిజన్, రెమెడియల్ తరగతులు కొనసాగుతున్నాయని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని,నూతన మెను ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అవసరమైన వైద్య సేవలు నిర్వహించి చికిత్స అందించాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.అనంతరం విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వసతి గృహ సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నివేషణ స్థలాల కొరకు జమ్మికుంట తహసిల్దార్ కు పాత్రికేయుల వినతి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** జనవరి 30తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న మాకు నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సంపూర్ణమైన నమ్మకం ఉందని, గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు అందించాలని తహసిల్దార్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో రమేష్ బాబు వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి ఏబూషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, రవికృష్ణ రచ్చ, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో బీఆర్ఎస్ నిరసన

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు 420 అబద్దాల కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బి. ఆర్. ఎస్. నాయకులు. ఇచ్చిన హామీలు నెరవేర్చవరకు పోరాటం చేస్తామని హెచ్చరిక. ఇంటింటికి తిరుగుతూ రేవంత్ రెడ్డి మోసాలను ఎండగడుతామని మంద సంజీవరెడ్డి అన్నారు..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com